జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020


# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :141 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 27 ఫిబ్రవరి 2026









## జెట్టిలకు రాజ్యసభ ఇవ్వాలి

న్యూఢిల్లీ: తెలంగాణలో ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాల్లో కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమంతరావు, జెట్టి కుసుమ కుమార్‌లకి ఇవ్వాలని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఈ మేరకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గురువారం ఢిల్లీలో కలిశారు. ఖర్గేతో ఆయన పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలో ఖాళీ కానున్న రెండు రాజ్యసభ స్థానాలపై సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్, ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో కూడా ఈ విషయంపై మాట్లాడానని, వి. హనుమంతరావు, జెట్టి కుసుమ కుమార్‌లకి రాజ్యసభ ఇవ్వాలని కోరానని అన్నారు. ఇదే విషయంపై రాహుల్ గాంధీని, మల్లికార్జున్ ఖర్గేని కలవడానికి ఢిల్లీకి వచ్చానని తెలిపారు. రాహుల్ గాంధీ ముందస్తు షెడ్యూల్ కారణంగా ఆయన బిజీగా ఉన్నారని చెప్పుకొచ్చారు. వి. హనుమంతరావు. జెట్టి కుసుమ కుమార్‌లకు రాజ్యసభ అవకాశాలపై ఆలోచన చేయాలని కోరానని తెలిపారు. జెట్టి కుసుమ కుమార్.. యూత్ కాంగ్రెస్ లీడర్‌గా, స్టూడెంట్ లీడర్‌గా.. కమ్మ సామాజిక వర్గం నుంచి ఉన్నారని ప్రస్తావించారు. జెట్టి కుసుమ కుమార్ ఫ్యామిలీ ఫ్రీడమ్ ఫైటర్స్ అని, వాళ్ల కుటుంబం నుంచి అంతా కాంగ్రెస్‌లోనే ఉన్నారని గుర్తుచేశారు. హనుమంతరావు తెలంగాణలో అనేక మంది ముఖ్యమంత్రులతో పని చేశారని వెల్లడించారు. మూడుసార్లు రాజ్యసభ ఎంపీగా పని చేశారని చెప్పుకొచ్చారు.

## నదుల అనుసంధానమే
# శ్రీరామరక్ష



గంగా-కావేరీ అనుసంధానం జరగాలన్నది తన ప్రగాఢమైన ఆకాంక్ష అని చెప్పకొచ్చారు. గంగా - కావేరి అనుసంధానం సాధ్యా సాధ్యాలపై ఆనాడే చర్చలు జరిగాయని ప్రస్తావించారు. నదులు అనుసంధానం చేసి, తెలుగు తల్లికి జలహారతి ఇచ్చేలా ప్రణాళికలు చేస్తున్నామని తెలిపారు. హంద్రీనీవా ద్వారా 738 కిలోమీటర్ల మేర కాలువలను విస్తరించి కుప్పంలో పరమ సముద్రం చెరువు వరకూ నీరిచ్చామని వివరించారు. మడకశిర వరకూ నీళ్లు తీసుకెళ్లి ఆ ప్రాంత దాహార్తిని తీర్చామన్నారు. ఎన్టీఆర్ హయాంలోనే రాయలసీమకు తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీనీవా లాంటి ప్రాజెక్టులు చేపట్టినట్లు ప్రస్తావించారు. సాగునీటిపై 2014 నుంచి 2019లో రూ.68 వేల కోట్లు ఖర్చు చేశామని పేర్కొన్నారు. గడిచిన 20 నెలలుగా రూ.20 వేల కోట్ల వరకూ ఖర్చు చేయగలిగామని వివరించారు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకూ నీరిచ్చి, శ్రీశైలంలో నీటిని పొదుపు చేసి 100 టీఎంసీలను

- వంశధార నుంచి పెన్నా వరకూ నదులను అనుసంధానించాలి
- పోలవరం - నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టుతో మేలు
- కాళేశ్వరం కట్టినా మేం అభ్యంతరం చెప్పలేదు
- గోదవరిలో వృధా జలాలు వినియోగంలోకి తెస్తాం
- నదుల అనుసంధానంతో తెలుగుతల్లికి జలహారతి పడతా
- తాగు,సాగునీటి సరఫరా లక్ష్యంగా ప్రాజెక్టుల నిర్మాణం
- సాగునీటి రంగంపై శాసనసభలో సీఎం చంద్రబాబు


గోదావరి జిల్లాల్లో కాటన్ దొర విగ్రహాలు పెట్టి పూజిస్తున్నారని చంద్రబాబు అన్నారు. 2047 విజన్‌లో భాగంగా కూటమి ప్రభుత్వం ప్రధానంగా నీటి భద్రతపైనే దృష్టి సారించిందని సీఎం వ్యాఖ్యానించారు. గోదావరి, కృష్ణా పుష్కరాలను కూడా ఘనంగా నిర్వహించే బాధ్యత తమ ప్రభుత్వానికే దక్కిందని తెలిపారు. గోదావరికి అఖండ హారతి, కృష్ణా నదికి పవిత్ర హారతి ఇవ్వడం ద్వారా జలాలను అత్యంత విలువైన వనరుగా భావిస్తున్నామని పేర్కొన్నారు. గోదావరి నది నుంచి సగటున ఏడాదికి 3 వేల టీఎంసీల నీళ్లు సముద్రంలోకి వృధాగా పోతున్నాయని వివరించారు.

అమరావతి,ఫిబ్రవరి26(ఆర్ఎన్ఎ): పోలవరం - నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టు వల్ల ఎవరికీ నష్టం లేదని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు మరోమారు స్పష్టం చేశారు. గోదావరి నుంచి సముద్రంలోకి వెళ్లే వృథాగా వరద జలాలను.. ఆయా ప్రాజెక్ట్‌లకు తరలిస్తామని పేర్కొన్నారు. గోదావరిపై ఎగువన తెలంగాణ రాష్ట్రం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిందని, దీనికి తాము అభ్యంతరం చెప్పలేదని ప్రస్తావించారు. రెండు తెలుగు రాష్ట్రాలకూ దీని వల్ల లాభం కలుగుతుందని ఉద్ఘాటించారు. పోలవరం - నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టుకి పొరుగు రాష్ట్రం అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. ప్రకృతిని ఆరాధించడం.. నీటిని పూజించే సంప్రదాయం మనదని సీఎం చంద్రబాబు అన్నారు. గోదావరికి అఖండ హారతి ఇచ్చామని, కృష్ణాకు పవిత్ర హారతి ఇచ్చామని గుర్తు చేస్తూ.. నదులను పూజించడం సంప్రదాయంగా పెట్టుకున్నామని తెలిపారు. సాగునీటి రంగంపై సీఎం చంద్రబాబు శాసనసభలో మాట్లాడారు. గంగా-కావేరి అనుసంధానం కావాలనేది నా ప్రగాఢ ఆకాంక్ష అని చెప్పారు. ఏ పనైనా చిన్న ఆలోచనతోనే మొదలవుతుంది. గంగా-కావేరి అనుసంధానం సాధ్యాసాధ్యాలపై ఆనాడే చర్చలు జరిగాయి. నదుల అనుసంధానం చేసి తెలుగుతల్లికి జలహారతి ఇచ్చే బాధ్యత మాది. నదుల అనుసంధానం వల్ల నీటి సమస్యలు తగ్గుతాయి. రాష్ట్రంలో కట్టిన ప్రాజెక్టులన్నీ ఎన్డీయే లేదా తెదేపా హయాంలోనే జరిగాయి. పట్టిసీమ నుంచి 100 టీఎంసీలు కృష్ణాకు తీసుకొచ్చాం. వెలిగొండ ప్రాజెక్టుకు నేనే శంకుస్థాపన చేశా... నేనే పూర్తి చేస్తున్నా. ధవళేశ్వరం వద్ద బ్యారేజీ నిర్మాణం వల్ల కాటన్ దొరను ఇప్పటికీ గుర్తుపెట్టుకుంటున్నారు. వంశధార నుంచి పెన్నా వరకూ రాష్ట్రంలో నదులను అనుసంధానిస్తే సమస్యలు పరిష్కారమవుతాయని సీఎం చంద్రబాబు వెల్లడించారు. అందుకే ఆ ప్రాంతం రతనాల సీమగా మారిందన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి మార్కాపురంతో సహా వివిధ ప్రాంతాలకు న్యాయం చేస్తామని సీఎం చంద్రబాబు భరోసా

కల్పించారు. ఆర్థిక ఇబ్బందులున్నా కూడా మార్కాపురం, ఒంగోలు జిల్లాలను సస్యశ్యామలం చేస్తామని సీఎం చంద్రబాబు మాటిచ్చారు. 30 ఏళ్ల ముందు ఆ ప్రాజెక్టు శంకుస్థాపన చేసి.. మొదటి దశను ఈ ఏడాది జూలైలోనే పూర్తి చేసి నీళ్లు ఇస్తామని చెప్పుకొచ్చారు. వెలిగొండ ప్రాజెక్టుకు రూ.2500 కోట్ల మేర ఇంకా ఖర్చు చేయాల్సి ఉందని వివరించారు. రూ.456 కోట్లతో ఫీడర్ కాలువ లైనింగ్ పనులకు శంకుస్థాపన చేశామని అన్నారు. ఈ క్రెడిట్ మొత్తం వైసీపీనే చోరీ చేస్తోందని ఆగ్రహించారు.

# తిరుమల లడ్డూపై
## మండలిలో స్వల్పకాలిక చర్చ

- పరస్పర విమర్శలతో సభలో గందరగోళం
- చర్చకు ముందే ప్రకటన చేస్తామన్న మంత్రి కేశవ్
- చర్చకు ముందు కుదరదన్న ఛైర్మన్
- గందరగోళం మధ్యే సభ నేటికి వాయిదా



2 లో

# ఇజ్రాయెల్-భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

- యూపీఐ పేమెంట్స్ విషయంలో ఇరు దేశాల మధ్య ఎవోయూ
- ఏఐ, వ్యవసాయం తదితర రంగాల్లో ఒప్పందాలు
- ఇజ్రాయిల్ పర్యటనలో ప్రధాని మోడీ ప్రకటన
- త్వరలోనే ఇండియా వస్తానన్న నెతన్యాహు



2 లో

# భారతీయ విద్యాభవన్ తరహాలో స్కూళ్లు

- మౌళిక వసతులతో పాటు..బ్రేక్‌ఫాస్ట్
- విజయ డెయిరీ ద్వారా అవసరమైన పాల సరఫరా
- రవాణా కోసం ఎలక్ట్రిక్ బస్సుల వినియోగం
- ప్రైవేట్ స్కూళ్ల ఫీజులకు కళ్లెం వేసేలా చర్యలు
- విద్యారంగంపై సమీక్షలో సిఎం రేవంత్ కీలక ఆదేశాలు

బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌లో తప్పనిసరిగా పాలు అందజేయాలని నిర్దేశిరచారు. ఇందుకోసం విజయా డైరీ నుంచి పాలు సేకరించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత కోసం ఏఐ టెక్నాలజీని వినియోగించాలని దిశానిర్దేశర చేశారు. కోర్ అర్బన్ రీజియన్ మినహా మిగిలిన నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఒక్కొక్క మండలంలో ఆరుట్ల స్కూల్ తరహాలో ట్రాన్స్‌పోర్ట్‌తో సహా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ”



2 లో

# తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం

- పేదల ఇళ్లు కూల్చిన దుర్మార్గులు
- ముగ్గురు మంత్రుల పన్నాగం ఇది
- అసెంబ్లీలో మీ పక్షాన పోరాడుతాం
- కోర్టుల్లో పైసా ఖర్చు లేకుండా నిలబడతాం
- వెలుగుమట్ల బాధితులను పరామర్శించిన కెటిఆర్


2 లో

# ఫీజుల నియంత్రణకు కమిటీ



2 లో

- విశ్రాంత జడ్జి లేదా మాజీ సీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు
- ప్రైవేటు విద్యా సంస్థల్లో అధికంగా వసూలు చేస్తే అనుమతి రద్దు.. రికవరీ
- మరో 100 తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు
- వచ్చే విద్యా సంవత్సరం నుంచి 1-12 తరగతుల విద్యార్థులకు అల్పాహారం, పాలు
- విద్యాశాఖ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు

వచ్చే విద్యాసంవత్సరం నుంచి విద్యార్థులకు అల్పాహారంతోపాటు పాలు అందజేయాలి. అందుకు అవసరమైన పాలు విజయ డెయిరీ నుంచి సేకరించాలి. అల్పాహారం పథకంపై అధికారులు, హరేకృష్ణ ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి. ఒక్కో విద్యార్థికి ఎన్ని క్యాలరీలు అందజేస్తున్నామనేది తెలుసుకునేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలి. సీఎం రేవంత్‌రెడ్డి


2 లో

## రాష్ట్రంలో అభివృద్ధిపై వందరోజుల
# కార్యక్రమాలు

- మంత్రులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనేలా కార్యాచరణ
- ప్రతీ శాఖ వందరోజుల కార్యాచరణపై ప్రణాళిక
- మార్చి 1న జిల్లా కలెక్టర్లతో సిఎం రేవంత్ సమావేశం
- అధికారుల సమావేశంలో సిఎస్ రామకృష్ణారావు ఆదేశం


2 లో

# అభివృద్ధిని చూసి ఓర్వలేక విషం చిమ్ముతున్న బిఆర్ఎస్

- కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం కమిషన్ల కోసమే నిర్మాణం
- సిబిఐ విచారణ కోరినా పట్టించుకోని బిజెపి
- మీడియా సమావేశంలో మండిపడ్డ మంత్రి పొంగులేటి


2 లో

# చిన్నారి మృతి కారకులను శిక్షించాలి

లేదంటే హైదరాబాద్‌ను దిగ్బంధిస్తాం

మాజీమంత్రి తలసాని హెచ్చరిక

ఉదయం

## అభివృద్ధిని చూసి ఓర్వలేక విషం చిమ్ముతున్న బిఆర్ఎస్

హైదరాబాద్: తెలంగాణ ప్రధాన ప్రతిపక్ష నాయకులు రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేక విషం చిమ్ముతున్నారని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. వరుస ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ప్రజాదరణను చూసి బీఆర్ఎస్ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని ఆయన విమర్శించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రాజెక్టుల అవినీతిపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోనే ఎనిమిదో అద్భుతంగా చెప్పుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం కమిషన్ల కోసమే కట్టారని పొంగులేటి ఆరోపించారు. 38 వేల కోట్లతో పూర్తి కావాల్సిన తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును పక్కనపెట్టి, తమ రాచరికాన్ని చాటుకోవడం కోసం లక్షల కోట్లతో కాళేశ్వరం నిర్మించారు. తీరా చూస్తే ఎన్నికల ముందు ఆ ప్రాజెక్టు పేకమేడలా కూలిపోయిందని ఎద్దేవా చేశారు. గత నాలుగేళ్లలో 162 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేస్తే, అందులో 50 టీఎంసీలు తిరిగి సముద్రం పాలయ్యాయని ఆయన గణాంకాలతో వివరించారు.

కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణ కోరినప్పటికీ, బీఆర్ఎస్ , బీజేపీల మధ్య ఉన్న అంతర్గత 'ఫెవికల్' బంధం వల్లే విచారణ ముందుకు సాగడం లేదని మంత్రి ఆరోపించారు. కేంద్ర సంస్థల నివేదికల ఆధారంగానే తాము జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేశామని, కానీ దీనిపై అసెంబ్లీలో చర్చ జరిగే సమయంలో ప్రతిపక్ష సభ్యులు పారిపోయారని దుయ్యబట్టారు. సభలో చర్చకు రమ్మంటే కుంటిసాకులు చెప్పే బావబావమరుదులు బయట మాత్రం అచ్చోసిన ఆంబోతుల్లా రంకెలు వేస్తున్నారని పొంగులేటి ఘాటుగా విమర్శించారు. నిత్యం పెయిడ్ ఆర్టిస్టులతో సోషల్ మీడియాలో విషం చిమ్ముతూ, శవాల మీద చిల్లర ఏరుకునే రకంగా ప్రతిపక్షం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ప్రజలు వీరి నిజస్వరూపాన్ని చూశారు కాబట్టే అన్ని ఎన్నికల్లో ఓడగొట్టారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీ పడదని మంత్రి స్పష్టం చేశారు. కృష్ణా పరివాహక ప్రాంత నీటిని నల్గొండ, ఖమ్మం, మహబూబ్ నగర్ వాసులకు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ స్వార్థ నిర్ణయాల వల్ల రాష్ట్రం 15 ఏళ్లు వెనక్కి పోయిందని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాన్ని మరో 15 ఏళ్లు ముందుకు తీసుకెళ్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రాజెక్టుల పనులపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రతిపక్షం దమ్ముంటే అసెంబ్లీకి రావాలని ఆయన సవాల్ విసిరారు.

## ఇజ్రాయెల్-భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం



న్యూఢిల్లీ: ఇజ్రాయెల్-భారత్ మధ్య త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరనుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. అలాగే ఇజ్రాయెల్‌లో కూడా త్వరలో యూపీఐ సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ మేరకు యూపీఐ పేమెంట్స్ విషయంలో ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. యూపీఐ పేమెంట్స్‌తో పాటు ఏఐ, వ్యవసాయం తదితర రంగాల్లో ఒప్పందాలు కుదిరాయి. రెండు దేశాల మధ్య త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం జరగనున్నట్టు ఇరు దేశాల ప్రధానులు సంయుక్త ప్రకటనలో వెల్లడించారు. మొత్తం 27 రంగాల్లో పరస్పర సహకారానికి ఇరు దేశాలు అంగీకరించాయి. మరోవైపు గాజాపై ప్రధాని మోదీ మరోసారి భారత్ వైఖరిని స్పష్టం చేశారు. మానవత్వం ఎప్పుడూ సంఘర్షణకు బలికాకూడదని అన్నారు. ప్రస్తుతం శాంతి ప్రణాళిక ద్వారా ఓ ముందడుగు పడిందని, ఈ ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతుగా నిలుస్తుందని మోదీ హామీ ఇచ్చారు. కూగా, త్వరలోనే భారత పర్యటనకు రావాల్సిందిగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహును ఆహ్వానించారు. అంతకు ముందు ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రధాని మోదీ చేసిన ప్రసంగాన్ని నెతన్యాహు ప్రశంసించారు. ఆయన ప్రసంగం ప్రతి ఒక్కరినీ కదిలించిందని అన్నారు. భారత్‌కు రుణపడి ఉన్నామని అన్నారు. మోదీ తమకు స్నేహితుడు కంటే ఎక్కువని అభివర్ణించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇజ్రాయెల్ పర్యటన రెండు దేశాల మధ్య సరికొత్త మైత్రికి నాంది పలికింది. విమానాశ్రయం నుంచి ఇజ్రాయెల్ పార్లమెంట్ వరకు మోడీకి లభించిన ఘన స్వాగతం ఈ పర్యటన ప్రాధాన్యతను చాటిచెప్పింది. పర్యటనలో భాగంగా నిర్వహించిన సంయుక్త విలేకరుల సమావేశంలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తన వ్యక్తిగత విషయాన్ని ఒకటి పంచుకొని అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహు మాట్లాడుతూ.. తన భార్యతో తన మొదటి డేట్ ఒక భారతీయ రెస్టారెంట్‌లో జరిగిందని, ఆ భోజనం అద్భుతంగా ఉండటం వల్లే వారి బంధం బలపడిందని సరదాగా వ్యాఖ్యానించారు. దీనికి తాను, తన పిల్లలు కూడా భారత్‌కు రుణపడి ఉంటామని ఆయన అనగానే ప్రధాని మోడీ నవ్వు ఆపుకోలేక పోయారు. భారతదేశంలోని అపారమైన ప్రతిభను, ఇజ్రాయెల్‌లోని సాంకేతిక పరిజ్ఞానాన్ని కలపడం ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చని ఇద్దరు నేతలు ఆకాంక్షించారు. ప్రధానంగా కచ్చితమైన వ్యవసాయం, సాఫ్ట్‌వేర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నారు. ఆవిష్కరణలు, సాంకేతికత, అభివృద్ధికి సంబంధించి రెండు దేశాల మధ్య 16 కీలక అవగాహన ఒప్పందాలు జరిగాయి.

రెండు దేశాల మధ్య స్నేహాన్ని మరింత బలోపేతం చేసేందుకు త్వరలోనే భారత్‌లో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని నేతలు నిర్ణయించారు. 'మా వ్యక్తిగత స్నేహం, ప్రభుత్వాల మధ్య సహకారం, ప్రజల మధ్య అనుబంధం నానాటికీ బలపడుతోంది' అని నెతన్యాహు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. దీనిని కొనసాగించేందుకు సాధ్యమైనంత త్వరగా భారతదేశంలో ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పర్యటన కేవలం దౌత్యపరమైన ఒప్పందాలకు మాత్రమే పరిమితం కాకుండా, ఇద్దరు దేశాధినేతల మధ్య ఉన్న బలమైన వ్యక్తిగత స్నేహాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది.

## తిరుమల లడ్డూపై మండలిలో స్వల్పకాలిక చర్చ

అమరావతి:ఏపీ శాసనమండలిలో తిరుమల లడ్డూ అంశంపై స్వల్పకాలిక చర్చలో వాదోపవాదాల మధ్య చర్చ ప్రారంభం అయ్యింది. అయితే పరస్పర విమర్శలతో సభను చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు శుక్రవారానికి వాయిదా వేశారు. చర్చ సందర్భంగా అధికార, విపక్ష సభ్యుల ఆందోళనలతో గందరగోళం ఏర్పడటంతో సమావేశాలను చైర్మన్ శుక్రవారం వాయిదా వేశారు. స్వల్పకాలిక చర్చలో భాగంగా తొలుత వైసీపీ సభ్యుడు పర్వతనేని చంద్రశేఖర్ రెడ్డికి మాట్లాడేందుకు అవకాశం ఇచ్చారు చైర్మన్. చర్చ సాగుతుండగా ప్రభుత్వం తరఫున స్టేట్‌మెంట్ ఇచ్చేందుకు తనకు అవకాశం కల్పించాలని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. స్వల్పకాలిక చర్చలో స్టేట్‌మెంట్ చేసే అవకాశం మంత్రికి ఉండదని.. రిప్లై మాత్రమే ఉంటుందని మండలి చైర్మన్ స్పష్టం చేశారు. స్టేట్‌మెంట్ కాపీలు సిద్ధం చేయాలని మండలి చైర్మన్ లేఖ రాశారని పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. తన అనుమతి లేకుండా ఆ లేఖ సిద్ధం చేశారని చైర్మన్ తెలిపారు. ఈ క్రమంలో కల్తీ నెయ్యి అంశంపై శాసనమండలిలో గందరగోళం నెలకొంది. చర్చకు ప్రతిపక్షానికి ముందుగా అవకాశం ఇస్తామని మండలి చైర్మన్ మోషేను రాజు అన్నారు. దీంతో ప్రభుత్వం నుంచి స్టేట్‌మెంట్ వద్దంటారా అంటూ మంత్రి పయ్యావుల కేశవ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. 'స్టేట్‌మెంట్ ఇస్తామని మేము ముందే చెప్పాం. లఘు చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఎంత సమయమైనా చర్చకు అనుమతించండి. అర్ధరాత్రి వరకు చర్చ కొనసాగించినా మాకు ఇబ్బంది లేదు. వినేందుకు కూడా ఓపిక లేనప్పుడు ప్రశ్నలు ఎందుకు అడగాలి. చర్చకు వైకాపా సభ్యులు ఎందుకు భయపడుతున్నారు' అని ప్రశ్నించారు. తిరుమల లడ్డూపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ముందుగా ప్రభుత్వం నుంచి స్టేట్‌మెంట్‌కు అవకాశం కల్పించాలన్నారు మంత్రి. చర్చకు ప్రభుత్వం భయపడుతోందని విపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆరోపించారు. దేవదేవుడి ప్రసాదాన్ని రాజకీయాలకు వాడుకుంటున్నారని ఆయన విమర్శించారు. తిరుమల లడ్డూపై సభలో చర్చ చేపట్టాలని వైసీపీ సభ్యులు ఆందోళనకు దిగారు. అధికార, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం, గందరగోళం ఏర్పడింది. ఈ నేపథ్యంలో శాసనమండలి సమావేశాలను రేపటికి వాయిదా వేస్తున్నట్లు మండలి చైర్మన్ మోషేన్ రాజు ప్రకటించారు.

## రాష్ట్రంలో అభివృద్ధిపై వందరోజుల కార్యక్రమాలు

హైదరాబాద్: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై 100 రోజుల కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణా రావు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తోపాటు రాష్ట్ర మంత్రులు ప్రజా ప్రతినిధులు పాల్గొనే ఈ వంద రోజుల కార్యక్రమంలో అన్ని శాఖల వారీగా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని సి.ఎస్ నిర్వహించారు.

స్పెషల్ సి.ఎస్ లు జయేష్ రంజన్, వికాస్ రాజ్ ,సి.వీ ఆనంద్ , సంజయ్ కుమార్ , మహేష్ దత్ ఎక్కా, సబ్యసాచి ఘోష్, నవీన్ మిట్టల్, దాన కిషోర్, అహ్మద్ నదీమ్, తదితరులు హాజరైన ఈ సమావేశంలో సి.ఎస్ మాట్లాడుతూ, ఈ వంద రోజుల కార్యక్రమంపై ఈ నెల 28వ తేదీన నిర్వహించే కార్యదర్శుల సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరవుతారని తెలిపారు. అదేవిధంగా మార్చ్ 1వ తేదీ ఆదివారం నాడు జిల్లా కలెక్టర్ల సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మార్చి 2వ తేదీ నుండి జూన్ 9 వ తేదీ వరకు వివిధ అభివృద్ధి పనులపై ప్రతీ శాఖ తమ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని, జిల్లా కలెక్టర్ల సమావేశంలో చర్చనీయాంశాలు వెంటనే రూపొందించాలన్నారు. ఈ సందర్బంగా వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు రాష్ట్ర మంత్రులు ప్రారంభిస్తారని ఇందుకు గాను ఇప్పటికే నిర్మాణం పూర్తయిన ప్రభుత్వ భవనాలను సిద్ధం చేయాలనీ అన్నారు. ప్రధానంగా గ్రామీణాభివృద్ధి, మున్సిపల్, హెల్త్, ఎడ్యుకేషన్, పంచాయితీ రాజ్, వ్యవసాయం, రెవెన్యూ, పర్యాటక, పరిశ్రమలు, మహిళా శిశు సంక్షేమం, గృహనిర్మాణం, రెవెన్యూ, విద్యుత్, కార్మిక తదితర అన్ని శాఖలు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సి.ఎస్ పేర్కొన్నారు. ముఖ్యంగా, పారిశుధ్యం గ్రామీణాభివృద్ధి ఆరోగ్య తదితర కార్యక్రమాలపై నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లకు అవగాహన

చైతన్య కార్యక్రమాల మాదిరిగా కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. సచివాలయం తోపాటు హెచ్.ఓ.డి లలో ఈ-ఆఫీస్ ను అమలు చేయాలని ఆదేశించారు.

## తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం



ఖమ్మం: తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం రాజ్యమేలుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో తొలగించిన ఆక్రమణలను కేటీఆర్ పరిశీలించారు. బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. వచ్చే నెల16వ తేదీ నుంచి అసెంబ్లీ ప్రారంభ మవుతుందని ఖమ్మం ప్రజల సమస్యను అసెంబ్లీలో ప్రస్తావిస్తామని అన్నారు. మీ అందరికీ న్యాయం జరిగేవరకూ మీ పక్షాన ప్రభుత్వంపై పోరాడతామని చెప్పుకొచ్చారు. తాము అధికారంలోకి రాగానే మీ అందరికీ ఇదే స్థలంలో ఇళ్లస్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టిస్తామని కేటీఆర్ భరోసా కల్పించారు. అందరూ ధైర్యంగా ఉండాలని అంటూ బాధితులకు కేటీఆర్ మాటిచ్చారు. హైదరాబాద్ నుంచి ఖమ్మం వరకు ఎక్కడ చూసినా కూల్చివేతలేనని ఆరోపించారు. ఖమ్మంలో కూల్చివేసిన కాలనీ చూశానని.. ముగ్గురు మంత్రులకు 60 ఎకరాల మీద కన్నుబడిందని ఆక్షేపించారు. ముగ్గురు మంత్రులు కలిసికట్టుగా ఈ దుర్మార్గం చేశారని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఎవరికీ తాము అన్యాయం చేయలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. అందరూ ధైర్యంగా ఉండాలని.. మీ అందరికీ అదే ప్రాంతంలో అక్కడే ఇళ్ల స్థలాలు ఇల్లు ఇస్తామని మాటిచ్చారు. ఇక్కడి వారందరికీ అండగా నిలబడాలని తాను వచ్చానని చెప్పుకొచ్చారు. ఇళ్ల కూల్చివేతపై కోర్టుకి కూడా వెళ్దామని.. మీకెవరికీ ఒక రూపాయి ఖర్చు లేకుండా మా తరఫున తమ లీగల్ టీం పోరాడుతుందని మాజీమంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. పేదలు ఎంతో కష్టపడి కట్టుకున్నఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం బుల్డోజర్లతో కూల్చివేస్తున్న సంగతి తెలిసిందే. రేవంత్ సర్కార్ కనికరం లేకుండా ఖమ్మం అర్బన్ వెలుగుమట్ల భూదాన్ భూముల్లో పేదల ఇళ్లను నేలమట్టం చేస్తోంది. ఈ క్రమంలో వారికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖమ్మం జిల్లా వెలుగుమట్ల బాధితులను కలిశారు. ఇళ్లు కోల్పోయిన వెలుగుమట్ల బాధితులను కేటీఆర్, పార్టీ నేతలతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మిమ్మల్ని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుస్తరు. మీకు అది చేస్తం.. ఇది చేస్తం.. అది చేస్తమని.. మీ 900 కుటుంబాల్లో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తాడు. మీరు ఐక్యంగా ఉంటేనే విజయం సాధిస్తరు.. లేదంటే వీళ్లు ఏం చేస్తరు. ఏ 100 మందితో వేలి ముద్రలు తీసుకొని మీకు అన్నేన్నో ఇస్తరు.. కేసీఆర్ 2000 డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించారు. వాటిలో కొన్ని మిగులున్నయట. ఆ ఇండ్లలో కొంతమందికిస్తమని చెప్పి వారిని లాక్కెళతారని కేటీఆర్ హెచ్చరించారు. ఓపీడీఆర్ వాళ్లు గతంలో ఎప్పుడో చేసిన పని. పాపం వాళ్లేం తప్పు చేయలేదు.. మీకు పట్టాలిప్పించారు. వాళ్లు తప్పు చేసిందేమి లేదు.. ఇప్పుడు వాళ్లను పట్టుకుని ప్రభుత్వం నానా మాటలు అంటోంది. ల్యాండ్ మాఫియానట.. ఎవడమ్మా ల్యాండ్ మాఫియా.. ఎవడైతే ఇవాళ మీ చుట్టూ వందల ఎకరాలు కొన్నాడో.. ఎవడైతే పేదవాడి ఇల్లు కట్టుకున్నడో వాడు మాఫియానా..? మీకు జరిగిన కష్టం.. మీ ఏడుపులు రాష్ట్రం మొత్తం చూసింది. మీ పిల్లలు, మీరు పడుతున్న అవస్థలు చూసే కేసీఆర్

సార్ మమ్మల్ని పంపించారు. దయచేసి ధైర్యంగా ఉండండి.. మీకు అన్ని రకాలుగా అండగా అజయ్ అన్న, మా ఎంపీ గాయత్రి రవిచంద్ర ఉంటారన్నారు. ఏ తప్పు జరుగకపోతే ఆర్డీవోను ఎందుకు వెంటనే బదిలీ చేశారు. సమాధానం చెప్పాలే ప్రభుత్వం. మంత్రులు తప్పు చేయకపోతే.. నిజంగా ధైర్యముంటే వాళ్లెందుకు రావడం లేదు.. ఇక్కడికి.. వాళ్లొచ్చి మాట్లాడాలి కదా.. అందుకే మీరు ధైర్యంగా ఉండండి. మీ వెంబడి కేసీఆర్ అన్న ఉన్నడు.. కేటీఆర్ అన్న ఉన్నడు. మేమంతా ఉన్నం. ఎట్టి పరిస్థితుల్లో మీకు న్యాయం జరిగేదాకా మేము అండగా ఉంటామని హామీనిచ్చారు. మీకు అన్ని కాగితాలున్నాయి.. కోర్టుకు పోదాం.. కోర్టుకు కూడా మీరు రూపాయి ఖర్చు పెట్టుకునే పని లేదు. పార్టీ తరపున మేం కొట్లాడుతాం.. మీకు మేం అండగా ఉంటాం. మళ్లీ వస్తాం మిమ్మల్ని కాపాడుకుంటాం. న్యాయపరంగా పట్టాలిప్పించే ప్రయత్నం చేస్తాం. దయచేసి ఐకమత్యాన్ని కోల్పోకండి.. సంఘటితంగా, ఒక్కటిగా ఉండండిని సూచించారు.


## భారతీయ విద్యాభవన్ తరహాలో స్కూళ్లు

హైదరాబాద్,: కోర్ అర్బన్ రీజియన్‌లో ప్రభుత్వ స్కూల్స్‌లో మౌలిక సదుపాయాల కల్పనపైన దృష్టి సారించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. భారతీయ విద్యా భవన్, జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూళ్లల్లో ఉన్న మౌలిక సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఉండాలని సూచించారు. గురువారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌పైన సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశర చేశారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణా రెడ్డి , విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా , కళాశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కుమార్, అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌ను పకడ్బందీగా అమలు చేయాలని మార్గనిర్దేశం చేశారు. బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌లో తప్పనిసరిగా పాలు అందజేయాలని నిర్దేశిరచారు. ఇందుకోసం విజయా డైరీ నుంచి పాలు సేకరించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత కోసం ఏఐ టెక్నాలజీని వినియోగించాలని దిశానిర్దేశర చేశారు. కోర్ అర్బన్ రీజియన్ మినహా మిగిలిన నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఒక్కొక మండలంలో ఆరుట్ల స్కూల్ తరహాలో ట్రాన్స్‌పోర్ట్‌తో సహా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ట్రాన్స్‌పోర్ట్ కోసం ఎలక్ట్రికల్ బస్సుల ఏర్పాటు పైన అధ్యాయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రైవేట్ స్కూల్స్‌లో నిబంధనలకు మించి ఫీజులు వసూలు చేస్తే అనుమతి రద్దుతో పాటు రికవరీ చేసేలా నిబంధన విధించాలని హుకుం జారీ చేశారు. ప్రైవేట్ స్కూల్స్‌లో ఫీజుల నియంత్రణకు సంబంధించి రికమండేషన్స్‌ని ప్రజాభిప్రాయం కోసం వెబ్‌సైట్‌లో ఉంచాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## మమతా బెనర్జీ కళ్లు తెరవాలి !

బెంగాల్లో సర్ ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో అక్కడ జ్యుడిషియల్ అధికారుల అజమాయిషీలో జరగాలని ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతోపాటే సర్ ప్రక్రియను అడ్డుకోరాదని మమతా బనర్జీకి సుప్రీం గట్టిగానే సూచించింది. నిజానికి సర్ ప్రక్రియ ద్వారా ఓట్లను సంస్కరించడం అవసరమే. తమిళనాట లక్షల్లో ఓట్లు తొలగించారు. గుజరాత్‌లోనూ తొలగించారు. ఇప్పుడు దక్షిణాదిలో కూడా సర్ ప్రక్రియ కొనసాగనుంది. ఈ క్రమంలో ఓట్లు తొలగింపు వల్ల ఎవరైనా తమ ఓటు నిజంగానే కోల్పోతే వారి పక్షాన ప్రభుత్వం పోరాడాలి. అంతే తప్ప అడ్డుకోవడం సరికాదు. ఇదేదో రాజ్యాంగ విఘాతం కలిగించారన్న రీతిలో ప్రచారం చేయడం విపక్షాలకు తగదు. ఎన్నికల కమిషన్ ఏం చేసినా, ఎలా చేసినా విమర్శించే విపక్ష స్థానంలో ఉన్న కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, డిఎంకెపార్టీలు తీవ్రంగా అడ్డుపడు తున్నాయి. బ్యాలెట్ బాక్స్ లతో ఓటింగ్ విధానం ఎలక్ట్రానిక్ ఓటింగ్ పద్ధతికి మారాక కొన్ని ఎన్ని కల వరకూ బాగా నడిచిందని ప్రశంసలు ఇచ్చిన పార్టీలు ఇప్పుడు ఆ విధానం వల్ల తమకు నష్టం వాటిల్లుతోందని ఘోషిస్తున్నాయి. పార్టీ ఏదైనా తమకు ఓటింగ్ అనుకూలంగా రాకపోయి ఓటమిపాలైతే ఎలక్ట్రానిక్ ఓటింగ్ పక్రి యలో లోటుపాట్లు ఉన్నందునే తాము ఓడిపోయామని విమర్శలు గుప్పిస్తున్నారు. విపక్ష పార్టీలు తమ స్థానాలు మారినా విమర్శలకు వెనుకాడడం లేదు. 'సర్' పేరెత్తితేనే విపక్షాల్లో అదీ అతి ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ అపచారం జరిగిందని అంటున్నారు. ఇలా కాకుండా ఎక్కడైనా ఓట్ల తొలగింపుతో ఎవరైనా నష్టపోతే దానిని ఆధారంగా చేసుకుని పోరాడాలి. కానీ మొత్తం ప్రక్రియనే వ్యతిరేకించడం ద్వారా రాజ్యాంగాన్ని తృణీకరిస్తున్నాయని గుర్తించాలి. సుప్రీం ఇచ్చిన ఆదేశాలు లేదా సూచనలు ఆయా రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలి. ఇంకా సర్ ప్రక్రియను అప్రతిష్టపాలు చేయాలనే ఆలోచన నుంచి రాజకీయ పార్టీలు బయటపడాలి. ఎన్నికల కమిషన్ పై సవాల్ చేసిన కాంగ్రెస్ పార్టీ ఓట్ చోరీపై తమ నిరసన ధ్వనులను పెంచుతున్నాయి. ఒకపక్క ఎన్నికల కమిషన్ త్వరలో ఎన్నికలు జరిగే పశ్చిమబెంగాల్, తమిళ నాడు, కేరళ వంటి రాష్ట్రాలలో ఓటర్ల జాబితా విస్తృత సవరణ (సర్) కార్యక్రమాన్ని చేపట్టగా కాంగ్రెస్ అధ్యక్షు డు రాహుల్గాంధీ, 'ఓట్ చోరీ' ప్రచార కార్యక్రమాన్ని బహుళ ప్రచారం చేస్తున్నారు. బీహార్ ఎన్నికల్లో చతికిలపడినా ఓటరు జాబితా విషయంలో రాజీ పడేది లేదనే ధోరణిలో ముందుకు కదులుతున్నారు. బీహార్లో 'సర్' కార్యక్రమం చేపట్టినప్పుడు ఎన్నికల కమిషన్ను కాంగ్రెస్ పార్టీ విపరీతంగా ఆరోపణలు గుప్పించింది. ఎన్నికల కమిషన్ తన ధోరణిలో తనప్రణాళిక ప్రకారం ఓటరు జాబితా సవరణ కార్యక్రమం చేపట్టింది.

## చిన్నారి మృతి కారకులను శిక్షించాలి



నాగర్‌కర్నూల్: కుమ్మెర మల్లన్న జాతరలో రెండు నెలల చిన్నారి మృతికి కారణమైన వారిని శిక్షించాలని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం నాగర్ కర్నూల్ కేంద్రంలో కుమ్మెర బాధితుల పక్షాన చేపట్టిన దీక్ష శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 రోజులలో దోషులపై చర్యలు తీసుకోకుంటే హైదరాబాద్‌ను దిగ్బంధం చేస్తామని , అవసరమైతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అభం శుభం తెలియని చిన్నారి మృతికి కారకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. నిందితులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్న బడుగు బలహీన వర్గాల ప్రజల పట్ల కొనసాగుతున్న వివక్ష, దాడులు, దౌర్జన్యాలు, ఆలయాల్లో ప్రవేశంపై ఆంక్షలు కొనసాగడం బాధాకరమని అన్నారు.దేవుడిని దర్శించుకునే అర్హత బలహీన వర్గాలకు లేదా ? అని ప్రశ్నించారు. కుమ్మెర దోషులను రక్షించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

## ఫీజుల నియంత్రణకు కమిటీ

హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణకు విశ్రాంత న్యాయమూర్తి లేదా ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటుచేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. నిబంధనలకు మించి ఫీజులు వసూలు చేస్తే అనుమతి రద్దు చేయడంతోపాటు సంబంధిత సొమ్మును విద్యా సంస్థల నుంచి తిరిగి రాబట్టేలా చూడాలని నిర్దేశించారు. ఫీజుల నియంత్రణకు సంబంధించిన సిఫార్సులను ప్రజాభిప్రాయం కోసం వెబ్‌సైట్‌లో ఉంచాలని సూచించారు. గురువారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో విద్యాశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. వచ్చే విద్యా సంవత్సరంలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున పైలట్ ప్రాజెక్టు తరహాలో మరో 100 తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు ఏర్పాటుచేయాలని, అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో(1 నుంచి 12వ తరగతి వరకు) విద్యార్థులకు అల్పాహారం అందించే పథకాన్ని అమలుచేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను నాణ్యమైన విద్యకు చిరునామాగా తీర్చిదిద్దాలని, దీనికి ఎంత వ్యయమైనా వెనకాడేది లేదని స్పష్టంచేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల రవాణా కోసం విద్యుత్ బస్సుల ఏర్పాటు అంశంపైనా అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు.

### 'ఆరుట్ల' తరహాలోనే వంద పాఠశాలలు

“హైదరాబాద్ నగరం మినహా రాష్ట్రవ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించాలి. సరిపడా తరగతి గదులు, క్రీడా మైదానం, ఇతర అన్ని రకాల వసతులు, బోధన సిబ్బంది, రవాణా సౌకర్యం కలిగిన రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలోని ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్ తరహాలోనే ఆ వంద పాఠశాలలు ఉండాలి. ఏడాది వ్యవధిలో క్యూర్ పరిధిలో నిర్దేశించుకున్న 12 ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం పూర్తికావాలి. నగరంలోని భారతీయ విద్యాభవన్, జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూళ్లలో ఉండే అన్ని వసతులు ఈ ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో ఉండాలి.

### కృత్రిమ మేధ.. అవకాశాలు మన పిల్లలకే దక్కాలి

ప్రపంచాన్ని శాసిస్తున్న కృత్రిమ మేధ(ఏఐ) సాంకేతికతపై విద్యార్థులు పట్టు సాధించేలా పాఠశాల స్థాయి నుంచి ఏఐ బోధనకు అవసరమైన చర్యలు తక్షణమే చేపట్టాలి. మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకునేలా ఏఐపై ఉపాధ్యాయులు, అధ్యాపకులకు స్వల్పకాలిక శిక్షణ తరగతులు ఏర్పాటుచేయాలి. కృత్రిమ మేధ కారణంగా ప్రపంచవ్యాప్తంగా వచ్చే మార్పులకు అనుగుణంగా లభించే ఉపాధి అవకాశాలను మన విద్యార్థులే అందిపుచ్చుకునేలా వారిని సన్నద్ధం చేయాలి. సాంకేతిక విద్యా విధానంలో అందుకు అనుగుణమైన మార్పులు తేవాలి' అని సీఎం ఆదేశాలిచ్చారు. సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కేశవరావు, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టా రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, సంచాలకుడు నవీన్ నికోలస్, కళాశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన తదితరులు పాల్గొన్నారు.

ఉదయం
ఎడిటర్: సి. శేఖర్ యం



# జనసేన సభ్యత్వం - భవితకు భీమా సౌకర్యం.

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**




జనసేన పార్టీ ఆదేశాలు మరియు ఆళ్లగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ నేత ఇరిగెల రాంపుల్లా రెడ్డి గారి పిలుపు మేరకు నేడు గురువారం నుండి జనసేన ఉద్యమి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు శిరివెళ్ల మండలం జనసేన పార్టీ నేత పెసరాయి చాంద్ బాషా పేర్కొన్నారు. మండల కేంద్రంలోని 1 వ వార్డులో మాట్లాడుతూ జనసేన పార్టీ సభ్యత్వం తీసుకోవడం వల్ల భవితకు భద్రంగా బీమా సౌకర్యం లభిస్తుందన్నారు. సభ్యత్వం తీసుకోవడం వల్ల అనేక బహుళ ప్రయోజనాలు లభిస్తాయని సభ్యులుగా చేరిన జనసైనికులు ప్రశ్నించే స్థాయి నుండి ప్రతినిధిగా తీర్చిదిద్దే శిక్షణ లభిస్తుందన్నారు. పార్టీ సభ్యత్వం వల్ల ప్రత్యేక గుర్తింపు గౌరవం ప్రాధాన్యత పార్టీ బాధ్యతలు నాయకత్వ బాధ్యతలు లభిస్తాయన్నారు పార్టీ సభ్యత్వం తీసుకుంటే నాయకత్వ లక్షణాలు తీర్చిదిద్దేందుకు శిక్షణ పార్టీ ఇస్తుందన్నారు సభ్యత్వం గల కుటుంబానికి ఐదు లక్షల ప్రమాద బీమా ఒక రక్షణ కవచంలా లభిస్తుందని పెసరాయి చాంద్ బాషా తెలియజేశారు జనసేన సాధక్ లను సంప్రదించి జనసేన కుటుంబంలో చేరి సరికొత్త రాజకీయ వ్యవస్థలో భాగస్వాములు కావాలని చాంద్ బాషా పిలుపునిచ్చారు. సభ్యత్వం లేకుండా పార్టీలో ఎంత చురుకుగా పనిచేసిన ప్రేక్షకులుగానే మిగిలిపోతారని ఒక కుటుంబం ఒక నాయకత్వం బహుళ ప్రయోజనాలు ప్రమాద భీమా సౌకర్యాలు లభించాలంటే వెంటనే జనసేన ఉద్యమి సభ్యత్వం తీసుకోవాలని చాంద్ బాషా తెలియజేశారు. జనసేన ఉద్యమి సభ్యత్వం తీసుకోవడం రెన్యువల్ చేసుకోవడానికి మరిన్ని వివరాల కోసం 94410 55145 నంబర్ ని సంప్రదించాలని పెసరాయి చాంద్ బాషా స్పష్టం చేశారు.

# ధరల పతనంతో.. టమాటా రైతులు కన్నీరు

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఫిబ్రవరి 26 :**



టమాటా రైతుల పరిస్థితి అధ్వానంగా మారింది. నెల రోజుల క్రితం వరకు ఆశాజనకంగా ఉన్న ధరలు ఒక్కసారిగా రూ.5 లకు రూ.2 లకు పడిపోవడంతో టమాటా రైతులు కన్నీరు పెడుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు కనీసం కోత కూలీలు, రవాణా ఖర్చులు కూడా రావటం లేదని వాపోతున్నారు. మార్కెట్ లో టమాటా ధరలు కనిష్ట స్థాయికి చేరుకున్నాయి. కిలో టమాటా కేవలం నాలుగు రూపాయలు నుంచి రూ. 4 నుంచి 5 రూపాయల వరకు మాత్రమే పలుకుతుంది. గత నెలలో రూ.30 నుంచి రూ.40లు వరకు పలికిన ధరలు ఇలా ఒక్కసారిగా పడిపోవడంతో రైతులు ఏం చేయాలో తెలియని పరిస్థితి నెలకొంది. ఇంకా కొందరు రైతులు గిట్టుబాటు ధరలు లేక పంటలను మార్కెట్కు తీసుకురాకుండా పొలాల్లోనే వదిలేస్తుండగా కొందరు పశువులకు పోస్తున్నారు. మరి కొందరు రోడ్లపైనే పారబోసి తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. పురుగు రాష్ట్రాల నుంచి ఆర్డర్లు తగ్గటం, స్థానికంగా దిగుబడి పెరగటం ఈ ధరల పతనానికి ప్రధాన కారణమని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అదేవిధంగా రైతు బజార్లలో రూ. 10లు చొప్పున క్రయవిక్రయాలు జరుగుతున్నాయి. ఓవైపు రైతు దగ్గర కేవలం రూ. 5లకే కొనుగోలు చేస్తున్నా వ్యాపారులు, బహిరంగ మార్కెట్ లో మాత్రం సామాన్య వినియోగదారుడికి రూ. 10 నుండి రూ. 20లు వరకు విక్రయిస్తున్నారు. రైతుకు లాభం లేక, అటు వినియోగదారుడు కి తక్కువ ధరకే దొరకకా.. మధ్యలో భళారులు మాత్రమే లాభపడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. టమాటా రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి..

పంటకు పెట్టుబడి లక్షల్లో పెట్టి అమ్మినా .. ఇప్పుడు వందల్లో కూడా రాబడి రావట్లేదని టమాటా రైతులు ఆవేదన వ్యక్తం

చేస్తున్నారు. ప్రభుత్వశీ తక్షణమే స్పందించి రైతు బజార్ల ద్వారా నేరుగా కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. గిట్టుబాటు ధర కల్పించి తమను తక్షణమే ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# నేటి నుండి "జనసేన ఉద్యమి" సభ్యత్వ నమోదు ఉత్సవాలు

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**




పార్టీ సభ్యత్వం వల్ల ప్రత్యేక గుర్తింపు గౌరవం ప్రాధాన్యత పార్టీ బాధ్యతలు నాయకత్వ బాధ్యతలు లభిస్తాయి అని తేజ అన్నారు. జనసేన ఉద్యమి సభ్యత్వం వలన కలిగే ప్రయోజనాలు: పార్టీ సభ్యునిగా గుర్తింపు, గౌరవం పార్టీ కార్యక్రమాల్లో ప్రాధాన్యత పార్టీ కమిటీల్లో బాధ్యతలు అప్పగించేందుకు సభ్యత్వం తప్పనిసరి. సభ్యత్వం ఉన్న వారికి మాత్రమే నాయకత్వ బాధ్యతలు నాయకత్వ ట్రైనింగ్, నాయకులుగా ఎదిగే అవకాశాలు 5 లక్షల ప్రమాద బీమా ద్వారా మీ కుటుంబానికి భరోసాఇప్పుడే మీ స్థానిక జనసేన సాధక్ ను సంప్రదించి జనసేన కుటుంబంలో చేరండి, సరికొత్త రాజకీయ వ్యవస్థలో భాగస్వామ్యులు కండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన యువ నాయకుడు తేజ పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా...

## నూతన మఠాధిపతిగా సింహాసనాసీనులైన శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాములవారు..





**వెంకటాద్రి స్వాముల వారికి తులాభారం.**

హాజరైన మఠాధిపతులు, పీఠాధిపతులు, ప్రభుత్వ ఉద్యోగులుటిడిపి, వైఎస్ఆర్సిపి, కాంగ్రెస్ ,బిజెపి ,తదితర అన్ని పార్టీల నేతల హాజరు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా , జిల్లా అధ్యక్షుడు భూపేష్ హాజరు. తరలి వచ్చిన శిష్యులు భక్తులు భక్తుల కోసం చలువ పందిళ్లు క్యూ లైన్లు ఏర్పాటు. పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాట ఆగమ వైదిక పద్ధతిలో మఠాధిపతి కార్యక్రమాలు ముగింపు

**కడప బ్యూరో (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**

భూత ,భవిష్యత్తు, వర్ధమాన కాలజ్ఞాని జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం 8వ తరం 12వ నూతన మఠాధిపతిగా శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాముల వారు గురువారం మధ్యాహ్నం సింహాసనాసీనులై (పట్టాభిషేకం) భక్తులు ,శిష్యులు, మఠాధిపతులు, పీఠాధిపతులు, అధికారులు, వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నేతలు, స్థానిక ప్రజలు తదితరులకు దర్శనమిచ్చారు. నటాధిపతుల వారి పట్టాభిషేకం పెద్ద ఎత్తున తరలివచ్చిన స్వామి వారి శిష్యులు నాయకులు ప్రజలందరి సమక్షంలో వారందరి సహకారంతో ఆగమ వైదిక పద్ధతిలో నిర్వహించారు. ఈ పట్టాభిషేకం కు శ్రీశైల శైవ మఠాధిపతి శివకుమార్ స్వాముల వారు పీఠాధిపతి కృష్ణమాచార్య స్వామి ఈశ్వరి దేవి మఠం మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శివకుమార్ స్వాముల వారితో పాటు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన అనేకమంది పీఠాధిపతులు మఠాధిపతులు నూతన మఠాధిపతి అయిన వెంకటాద్రి స్వాముల వారిని ఆశీర్వదించడంతోపాటు ఈ సందర్భంగా సన్మానించారు. మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ,జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చదివి రాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి లతోపాటు, మైదుకూరు మాజీ శాసనసభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లి రఘురాం రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ మంత్రి డాక్టర్ డిఎల్ రవీంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ రాజ్యసభ సభ్యులు నర్రెడ్డి తులసి రెడ్డి ,జిల్లా పరిషత్ చైర్మన్, రామ గోవిందరెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి లతోపాటు బిజెపి ఇతర పార్టీల నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చి నూతన మఠాధిపతిగా పట్టాభిషేకం చేపట్టిన శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వామివారిని కలిసి అభినందించడంతోపాటు స్వామి వారిని సన్మానించారు. మఠాధిపతుల పట్టాభిషేకం చూసేందుకు ఆంధ్రప్రదేశ్ తో పాటు పురుగు రాష్ట్రాలైన తెలంగాణ కర్ణాటక తమిళనాడు తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన శిష్యులు భక్తులు స్థానిక ప్రజలందరికీ ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు కోసం వేడిమి నుంచి కాపాడేందుకు కోసం పెద్ద ఎత్తున చలువ పందిళ్లను ఏర్పాటు చేయడంతో పాటు మఠాధిపతులను దర్శించుకునేందుకు కోసం భక్తులకు క్యూలైన్లను కూడా పకడ్బందీగా ఏర్పాటు చేశారు భక్తుల మధ్య ఎటువంటి అవాంతరాలు జరగకుండా కాపాడేందుకు కోసం మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్, రూరల్ సీఐ శివశంకర్ యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోలీసు బలగాలను ఏర్పాటు చేశారు అదేవిధంగా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు శిష్యుల కోసం నాలుగైదు చోట్ల అన్నదాన కౌంటర్లను ఏర్పాటు చేసి ఉచిత భోజనాలను పెద్ద ఎత్తున పంపిణీ చేశారు.

ఎన్నో సంవత్సరాలకు ఒకసారి జరిగే మఠాధిపతుల పట్టాభిషేకం కార్యక్రమాన్ని కనులారా వీక్షించేందుకు కోసం భక్తులు దేవాలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున పాల్గొని మఠాధిపతి సింహాసనాసీనులైన దృశ్యాన్ని ఆనందంగా వీక్షించారు. అదేవిధంగా సింహాసనాశనులైన మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాముల వారు భక్తులు, శిష్యులు ప్రజలందరికీ ఆశీర్వచనాలను అందజేశారు. ఈ కార్యక్రమం మఠం మేనేజర్ ఈశ్వర చారి ఆధ్వర్యంలో త్వరలో కాబోయే మేనేజర్ ప్రసాద్ ,మఠాధిపతి తమ్ముళు అయిన వీరంభట్లయ్య, దత్తాత్రేయల పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం మఠాధిపతి శ్రీశ్రీశ్రీ వెంకటాద్రి స్వాముల వారు స్థానిక గ్రామాల ప్రజలు, శిష్యులు, ముఖ్యమైన భక్తులతో, ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు ఈ సందర్భంగా మఠాధిపతి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన స్థానిక గ్రామాల ప్రజలతోపాటు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన స్వామివారి శిష్యులు, భక్తులు, అధికారులు ,రాజకీయ నాయకులు, వివిధ ప్రజా సంఘాలు, ప్రజలతోపాటు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.


**మఠాధిపతులకు తులాభారం**

8వ తరం 12వ మఠాధిపతిగా పట్టాభిషేక చేసిన శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాములవారికి తులాభారం నిర్వహించారు భక్తులు ప్రజలు శిష్యులు అధికారులు జేజేల మధ్య ఆయనను ఓవైపు కూర్చోబెట్టి మరోవైపు బెల్లపు వంటలు

పెట్టి తులాభారం వేశారు ఈ సందర్భంగా భక్తుల జేజేల మధ్య ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం అంతా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చాలా ప్రశాంతంగా జరగడంతో ఇటు స్థానికంగా ఉన్న అధికారులతో పాటు అటు పోలీసు అధికారులు స్థానిక రాజకీయ నేతలు స్థానిక గ్రామాల ప్రజలు అమ్మయ్య ఏ గొడవలు లేకుండా వైభవపేతంగా మఠాధిపతి పట్టాభిషేకం జరిగింది అంటూ అందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# చాగలమర్రి మండలంలోని రైతులందరికీ విజ్ఞప్తి

**ఉదయం న్యూస్ చాగలమర్రి**




ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పొలం కలిగిన ప్రతీ రైతు 11 అంకెల యూనిక్ ఐడి నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని తెలియజేయుచున్నాము. ఈ యూనిక్ ఐడి ఉన్న రైతులకు మాత్రమే పి. ఎం. కిసాన్, అన్నదాత సుఖీభవ మరియు ఇతర ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందే అవకాశం ఉన్నది. కనుక రైతులు తమ పొలం ఉన్న రైతు సేవ కేంద్రం నందు సంప్రదించి ఫిబ్రవరి 28 తేదీ లోపు నమోదు చేసుకోవలసినదిగా కోరడమైనది. 11 అంకెల యూనిక్ ఐడి నమోదు కొరకు అవసరమైన పత్రాలు : ఆధార్ కార్డు, భూమి పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ లింక్ అయిన మొబైల్ నెంబర్. ఇప్పటివరకు మండలంనందు 6992 మంది రైతులు 11 అంకెల యూనిక్ ఐడినీ నమోదు చేసుకున్నారు. ఫిబ్రవరి 28 తేదీ లోపు నమోదు చేసుకొనకపోతే పథకాల లబ్ధి ఆగిపోవచ్చు. కనుక రైతులందరూ తప్పనిసరిగా రైతు సేవ కేంద్రం నందు చేయించుకోవాలని కోరడమైనది.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న టిడిపి మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి...

**కొలిమిగుండ్ల ఫిబ్రవరి 25 (ఉదయం న్యూస్):**



తాడిపత్రి మండల పరిధిలోని ఆలూరు కోన రంగనాథ స్వామి ఆలయంలో గురువారం అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ పెట్టికోట యూనిట్ హెడ్ నగూరి కేశవ్ రోహిణి దంపతుల కుమారుడు కౌశిక్ ,వర్షిత వివాహ వేడుకల్లో కొలిమిగుండ్ల టిడిపి మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి, గొంగటి హుస్సేన్ రెడ్డి కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వివాహ వేడుకల్లో ఇంకా పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# నోవి పాఠశాల యందు ఘనంగా సరస్వతి పూజ వేడుకలు

**పదవ తరగతి విద్యార్థులకు విలువైన సందేశాన్ని అందించిన ఎంఈఓ రమా వెంకటేశ్వర్లు.అలరించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



మండల కేంద్రమైన తుగ్గలి లోని స్థానిక నోవి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు సరస్వతి పూజ,ఫేర్వెల్ ఫెస్ట్ వేడుకలను గురువారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి రమా వెంకటేశ్వర్లు హాజరయ్యారు. మార్చి 16న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం అవుతుండడంతో వేద పండితుల చేత విద్యార్థుల ఆధ్వర్యంలో సరస్వతీ పూజను పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిప్పయ్య, ఉపాధ్యాయుల బృందం ఘనంగా నిర్వహించారు. అనంతరం మండల విద్యాధికారి రమా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పక్కా ప్రణాళికతో చదువుకొని మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆయన తెలియజేశారు. విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకొని వచ్చి ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆయన తెలియజేశారు. అనంతరం చదువులో,క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రంతో పాటు బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం చిన్నారులు, విద్యార్థులు చక్కటి నృత్యాలతో అలరించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిప్పయ్య ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు, చిన్నారులు మరియు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మాత కోటేశ్వరమ్మ దేవర సందర్భంగా ఎద్దుల బండి గిరికే పోటీలను ప్రారంభించిన: టీడీపీ నాయకులు



**నందవరం( ఉదయం న్యూస్)**

మండల పరిధిలో మాచపురం గ్రామంలో శ్రీమాతా కోటేశ్వరమ్మ దేవర సందర్భంగా జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కన్వీనర్ ఖాసిం వలి ఆధ్వర్యంలో క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఎద్దుల బండి గిరికే (పరుగు) పోటీలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ మండల కన్వీనర్ కాసిం వలి మాజీ జడ్పిటిసి పుష్పవతి, పూలచింత బండే గురువు స్వామి ముఖ్య నాయకులు జెండా ఊపి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చుట్టూ పక్కల ఉన్న మండలాలు వివిధ గ్రామాలు పోటీలో పాల్గొన్నారు. తెలుగువారి సంప్రదాయమైన ఎద్దుల బండి పోటీలు కేవలం వినోదం మాత్రమే కాదు, మన రైతు బిడ్డల పౌరుషానికి, పట్టుదలకు నిదర్శనం. యువతకు మన క్రీడలపై అవగాహన పెంచేందుకే ఇటువంటి పోటీలను నిర్వహిస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బడేసాబ్ వలి, డీలర్ రెమాన్ భాష సత్తిరెడ్డి, నది కైరవాడి వీరేష్, రామకృష్ణ రెడ్డి,మిట్ట సోమల గూడూర్ వీరేష్, పరశురాముడు, టిడిపి నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయి : DSP రామంజి నాయక్ గారు




**ఆత్మకూరు ఉదయం న్యూస్**

ప్రతి ఒక్క ఉద్యోగికి ఉద్యోగంతో చేసుకుంటూ మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని ఆత్మకూర్ ఋూ రామంజి నాయక్ గారు తెలిపారు. ప్రతి రోజు క్రీడలు మరియు వ్యాయామం చేయడం వల్ల మానసికంగా,శారీరకంగా ఆరోగ్యం గా ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఋూ గారు ఆత్మకూర్ పట్టణంలో ఖఎఖ స్టేడియం లో ఆత్మకూర్ సబ్ డివిజన్ కి సంబంధించిన వెటర్నరీ ఉద్యోగులు సమన్వయ క్రీడా పోటీలను ముఖ్య అతిథిగా హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. మహిళా విభాగంలో ఖోఖో,వాలీబాల్,షటిల్ ఆడారు మరియు పురుషుల విభాగంలో క్రికెట్,వాలీబాల్,షటిల్,కబడ్డీ క్రీడలు ఆడారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి వీచీఎ.రాజు గారు,జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి శ్రీకాంత్ రెడ్డి గారు,వెటర్నరీ ాూణ వెంకటేశ్వర్లు గారు,డాక్టర్ కిషోర్ గారు,అరుణ గారు, ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా గారు,కరిముల్లా గారు,రాజేష్ గారు,జావీద్ గారు,రమేష్ గారు పాల్గొన్నారు

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# ఘనంగా రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ కార్యాలయం ప్రారంభం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డా??చదలవాడ అరవింద బాబు**

**నరసరావుపేట, ఉదయం న్యూస్, ఫిబ్రవరి 26 :**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోఫ్ట్‌వేర్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే డా??చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గ్రంథాలయాల ఆధునికీకరణకు మరియు డిజిటల్ సేవల విస్తరణకు ఒక ముఖ్యమైన అడుగుగా ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావుని, ఎమ్మెల్యే డా??చదలవాడ అరవింద బాబు దుస్సాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా ఎమ్మెల్యే డా??చదలవాడ అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా??చదలవాడ మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా గ్రంథాలయ వ్యవస్థను సాంకేతిక పరిజ్ఞానంతో అనుసంధానం చేయడం అత్యవసరమని పేర్కొన్నారు. డిజిటల్ గ్రంథాలయాలు, ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి రావడం ద్వారా విద్యార్థులు, ఉద్యోగార్థులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రంథాలయాలను కేవలం పుస్తకాల కేంద్రాలుగా కాకుండా జ్ఞాన కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఆధునిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. యువతలో చదువు పట్ల ఆసక్తి పెంపొందించేందుకు గ్రంథాలయాల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ శాఖ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మరియు అధికారులను ఎమ్మెల్యే డా??చదలవాడ అభినందించారు.

# అంగన్వాడీలకు సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలి

## సిఐటియు పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి సిలార్ మసూద్

**నరసరావుపేట, ఉదయం న్యూస్, ఫిబ్రవరి 26 :**




అంగన్వాడీలకు గత సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలని లేకుంటే అంగన్వాడీల ఆగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం గురికావాల్సి ఉంటుందని సిఐటియు పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి సిలార్ మసూద్ అన్నారు.అంగన్వాడీ వర్కర్లుడ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో నరసరావుపేట ధర్నా చౌక్ లో నాలుగో రోజు రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ప్రారంభించి వారి నిర్దేశించి మాట్లాడుతూ, గత ఎన్నికలకు ముందు అంగన్వాడి కార్యకర్తలు రాష్ట్ర వ్యాప్తంగా 42 రోజులు పోట్లాడి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచ్చి చేసుకున్న ఒప్పందాలను అమలు చేయాల్సిన కూటమి ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదని అంగన్వాడీల శక్తిని విస్మరించి ఎన్డీఏ నాయకత్వంలోని చంద్రబాబు ప్రభుత్వం అంగన్వాడీల ఆగ్రహానికి గురికాకుండా వారి సమస్యలను పరిష్కరించాలని వేతనాలు, గ్రాడ్యుటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వేసవికాలం వేతనంతో కూడిన సెలవులు, మినీ సెంటర్ మెయిన్ సెంట్రల్ గా గుర్తించడం, అర్హత ఉన్న ఆయాలకు ప్రమోషన్లు ఇవ్వడం, తదితర న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు చేస్తున్న పోరాటం న్యాయమైనదని చంద్రబాబు ప్రభుత్వం వారు సమస్యలను పరిష్కరించకుంటే చలో విజయవాడ కార్యక్రమం చేపట్టాల్సి ఉంటుందని అంతవరకు తెచ్చుకోకుండా సమ్మె ఒప్పందాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు నాయక్, శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ డి శివకుమారి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడికొండ రత్నకుమారి లు రిలే దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడారు. నాలుగవ రోజు రిలే దీక్షలో వినుకొండ, ఈపూరు ప్రాజెక్టు నుండి జిల్లా అధ్యక్షురాలు ప్రసన్న, జ్యోతమ్మ, విజయలక్ష్మి, ఎలిజిబెత్, సరస్వతి, మహబూబ్ బి, కృష్ణవేణి పేరమ్మ, సుందరమ్మ, రంజాన్ బి, వర్కర్లు, ఆయాలు, దీక్షలో కూర్చున్నారు.

# కంచంలో కల్తీ “ఆహారం

**వ్యవస్థల నైతిక పతనం: ధన దాహంతో సాగుతోన్న వ్యవస్థీకృత నేరం**
**జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వద్దేపల్లి హనుమంతు**

**ఎపి-హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వద్దేపల్లి హనుమంతు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్న సూక్తి నేడు. అర్థాన్ని కోల్పోతోంది. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో వాడే నెయ్యి కల్తీ కావడం నుండి, రాజమండ్రిలో కల్తీ పాలు తాగి ప్రాణాలు కోల్పోవడం వరకు. ప్రతి ఘటనా సమాజంలోని నైతిక పతనాన్ని చాటుతోంది. ఆహార కల్తీ అనేది నేడు కేవలం ఒక పొరపాటు కాదు. అది ఒక వ్యవస్థీకృత నేరంగా రూపాంతరం చెందింది. పాల డెయిరీలు వంటి ఆహార సంబంధిత ప్లాంట్లలో కూలింగ్కోసంసురక్షితమైన కూలెంట్లు వాడాలి. రాజమండ్రిలో ఎటువంటి గుర్తింపు లేని డెయిరీలో పరిశ్రమలు, వాహనాల్లో వాడే ప్రమాద కరమైన ఇథిలీన్ గ్లైకాల్కూలెంటాడటం, అది లీకై ప్రజలను ప్రాణాలమీదకు రావడం విచారకరం. ఇలాంటి అనుభవాలతో మన ప్రభుత్వ వ్యవస్థల్లో తీవ్రమైన నియంత్రణ, పర్యవేక్షణ లోపాలతో పాటు, వ్యాపారుల అనైతిక ధోరణి స్పష్టమౌతుంది. పార్లమెంటులో ఎంపీ రాఘవ చట్టా ఈ మధ్యే అన్నట్లుగా, నేడు విక్రయించ బడే ప్రతీ ‘ప్యూర్’ లేబుల్ వెనుక ఒక భయంకరమైన విషపూరిత రహస్యం దాగి ఉంది. ఆహార ఉత్పత్తుల కల్తీ అనేది
వ్యాపార లావాదేవీ కాదు, ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్న క్రీడ.

మనం నిత్యం తీసుకునే ఆహారం నేడు రోగాల భాండగారంగా మారుతోంది. అమృతంలాంటి పాలలో డిటర్జెంట్, యూరియా వంటి రసాయనాలు చేరుతుంటే, నెయ్యి నూనెలలో జంతువుల కొవ్వు కలవడం వల్ల గుండె అబ్బులు, పక్షవాతం వంటి ముప్పులు పొంచి ఉన్నాయి. మసాలా దినుసుల్లో వాడే ఇటుక పొడి, మెటానిల్ ఎల్లో రంగులు క్యాన్సర్ కు దారితీస్తుండగా, కూరగాయలు, పండ్లకు ఇచ్చే ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లు వంధ్యత్వానికి, హార్మోన్ల అసమతుల్యతకు కారణమవుతున్నాయి. పనీర్, తేనె వంటి పదార్థాలు సైతం స్టార్చ్, షుగర్ సిరప్ల మాయాజాలంలో చిక్కుకుని కిడ్నీ వ్యాధులను పంచుతున్నాయి. వీటన్నింటికీ తోడు రుచి కోసం వాడే అజినోమోటో టేస్ట్ సాల్ట్, వినియోగం గత పాతికేళ్లలో
విస్ఫోటనంలా 1000 శాతం పెరిగింది. ఏటా సుమారు 2.5 లక్షల మెట్రిక్ టన్నుల మేర వినియోగిస్తున్న ఈ టేస్ట్ సాల్ట్ 80 శాతానికి పైగా వాటా చైనా, థాయిలాండ్ దేశాల నుండి దిగుమతి అవుతోంది. ఫుడ్ సేఫ్టీ సంస్థ దీనిని పరిమిత పరిమాణంలో వాడటానికి మాత్రమే అనుమతి ఇచ్చినప్పటికీ, అసంఘటిత ఆహార రంగంలో దీనిని విచ్చలవిడిగా వాడుతున్నారు. ఫలితంగా, ఈ టేస్ట్ సాల్ట్ నిశ్శబ్దంగా ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తోందని నిపుణులు హెచ్చ రిస్తున్నారు.

వ్యాపారుల నైతికత పౌరుల నైతిక బాధ్యత:

ఆహార కల్తీ అనేది కేవలం చట్టపరమైన నేరం మాత్రమే కాదు, అది మానవత్వానికే ఒక పెద్ద కళంకం, అతిథి దేవో భవ’ గొప్పలకు పోతూ ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి వ్యాపార లాభాలు గడించడం అత్యంత అనైతికం. మన పళ్లెంలో ఉన్న ఆహారం విషం కాకూడదంటే, ముందుగా వ్యవస్థలో వేళ్లూనుకున్న కల్తీని ప్రక్షాళన చేయాలి. ఆహార భద్రతలో ప్రపంచంలోనే అత్యుత్తమంగా నిలుస్తున్న సింగపూర్ వంటి దేశాలను మనం రోల్ మోడల్గా తీసుకోవాలి. ఆ దేశం తన ఆహార అవసరాల కోసం దిగుమతులపై ఆధారపడినప్పటికీ, సైన్స్ బేస్డ్ రిస్క్ మేనేజ్ మెంట్, బ్లాక్చైన్: వంటి అత్యాధునిక సాంకేతికతతో అద్భుతమైన
ఫలితాలను సాధిస్తోంది.

140 కోట్ల జనాభా ఉన్న మన దేశంలో ప్రతి జిల్లాలో ఒక అత్యాధునిక ల్యాబ్, త్వరితగతిన కల్తీ. కేసులపై తీర్పులిచ్చే ప్రత్యేక కోర్టుల ఏర్పాటు అనివార్యం, ప్రభుత్వం ఫుడ్ సేఫ్టీ విభాగాల్లో ఖాళీలను భర్తీ చేసి, పశు సంపద, పౌల్ట్రీ, అద్వా రంగాల్లో జరుగుతున్న అక్రమాలపై టాస్క్ ఫోర్స్ వ్యవస్థలను పెట్టి కట్టడి చేయాలి. వ్యాపారస్తులు లాభార్జన కంటే వినియోగదారుల క్షేమమే ముఖ్యమనే నైతిక ప్రమాణాలను పాటించాల్సి ఉండగా, మరోవైపు వినియోగదారుల్లోనూ చైతన్యం పెరగాలి, తక్కువ ధరకు వచ్చే వస్తువులపై మోజు పడకుండా లేబుళ్లపై ఉన్నఫుడ్ సేఫ్టీ లోగో, గడువు తేదీ, పోషక విలువలను తప్పనిసరిగా గమనించాలి. కల్తీ జరిగినట్లు అనుమానం వస్తే వెంటనే ఫుడ్ సేఫ్టీ యాప్ లేదా పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేసి తమ బాధ్యతను చాటుకోవాలి, పాలకుల చిత్తశుద్ధి, అధికారుల నిజాయితీ, పౌరల అప్రమత్తతతోడైనప్పుడే ఆరోగ్యవంతమైన భారతావని సాధ్యమవుతుంది..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వద్దేపల్లి హనుమంతు తెలిపారు.



# కిరాణా షాపులలో తనిఖీలు నిర్వహించిన పోలీసులు

**మద్దికేర:ఉదయం న్యూస్:**

మండల కేంద్రమైన మద్దికేర నందు పాఠశాలలకు సమీపంలో గల కిరాణా షాపుల యందు మద్దికేర ఎస్.ఐ హరిత తమ పోలీసు సిబ్బందితో కలిసి గురువారం రోజున తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై హరిత కిరాణా షాప్ యజమానులతో మాట్లాడుతూ పాఠశాలలకు 100 మీటర్ల పరిధిలోని గల కిరాణా షాప్ యజమానులు తమ షాపుల యందు సిగరెట్లు,పొగాకు సంబంధిత ప్యాకెట్లను విక్రయించరాదని ఆమె హెచ్చరించారు.పోలీసు వారి నిబంధలను అతిక్రమించి పాఠశాలల సమీపంలో సిగరెట్లు,పొగాకు సంబంధిత ప్యాకెట్లను విక్రయిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ హరిత కిరాణా షాప్ యజమానులను హెచ్చరించారు. చదువుకునే విద్యార్థులు ఎటువంటి చెడు అలవాట్లకు బానిసలు కాకూడదని జిల్లా పోలీసు ఉన్నతఅధికారుల ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్ణయించినట్లు ఎస్.ఐ హరిత తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మద్దికేర పోలీసు సిబ్బంది,కిరణా షాప్ యజమానులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు హెల్మెట్ వినియోగం తప్పనిసరి

**నరసరావుపేట ఎం వి ఐ శివనాగేశ్వరరావు వెల్లడి**

**నరసరావుపేట, ఉదయం న్యూస్, ఫిబ్రవరి 26 :**



పల్నాడు జిల్లా నరసరావుపేటలో ఎం.వి.ఐ శివ నాగేశ్వరరావు వాహనాల తనిఖీలు నిర్వహించారు. రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకుని వాహనాల పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, బీమా, హెల్మెట్ వినియోగం తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండాలని సూచిస్తూ, హెవీ వాహనాలను టౌన్‌లోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నియమాలు తప్పకుండా పాటించాలని వాహనదారులకు ఆయన హెచ్చరికలు జారీ చేశారు.

# కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సర్వసభ్య సమావేశం విజయవంతం చెయ్యండి

**జిల్లా కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులు నడికుడి వెంకటేశ్వరరావు**

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఫిబ్రవరి 26 :**



పిడుగురాళ్ల పట్టణంలో పల్నాడు జిల్లా కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులు నడికుడి వెంకటేశ్వరావు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, ఆంధ్రరాష్ట్ర కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనివాహక కార్యదర్శి, కర్నూలు జిల్లా గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పారెళ్ళ బసవేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బెజవాడ ఆదిశేషయ్య ఆదేశాల మేరకు 2026 మార్చి 1వ తేదీ ఉదయం 10 గంటలకు గుంటూరు పట్టణంలో ఎన్, కోటేశ్వరరావు కళ్యాణ మండపం 1/6 అరండల్ పేట, సాలిపేట మొదటి వీధి లో కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటి సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశానికి పల్నాడు జిల్లాలోని రాష్ట్ర కమిటి, జిల్లా కమిటి సభ్యులు, నియోజకవర్గ సభ్యులు, మహిళలు తప్పని సరిగా పాల్గొనాలని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# బద్వేల్ లో సోలార్ ఎంటర్ప్రైజెస్ను ప్రారంభించిన మైదుకూరు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ బద్వేల్ టిడిపి ఇన్చార్జి రితీష్ రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ మున్సిపాలిటీ ఎన్జీవో కాలనీలో, మైదుకూరు నియోజకవర్గం బోడపాడు గ్రామానికి చెందిన ప్రముఖులు బిజివేముల రామిరెడ్డి .. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ బద్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ కే రితేష్ రెడ్డి కలిసి వారి నూతన ‘విహాన్ సోలార్ ఎంటర్ప్రైజెస్’ను రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా పర్యావరణ హితమైన సోలార్ ఇంధన రంగంలోకి అడుగుపెట్టిన రామిరెడ్డి వారి కుటుంబ సభ్యులకు నాయకులు శుభాకాంక్షలు తెలిపి, సంస్థ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు గుర్రంపాటి వెంగల్ రెడ్డి మాజీ ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ మహబూబ్ బాషా నరసింహనాయుడు , రామ్మోహన్ రెడ్డి ఉభయ నియోజకవర్గాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డిని బద్వేలు టిడిపి ఇన్చార్జిగా నియమిస్తే

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డిని బద్వేలు తెలుగుదేశం పార్టీ ఇంచార్జిగా నియామకం చేస్తే తిరుమలకు పాదయాత్రలు చేసేందుకు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు వెంకటేశ్వర స్వామికి మొక్కుకున్నారు ఇది ఇప్పుడు బద్వేల్ నియోజకవర్గం లో వైరల్ గా మారింది గత రెండు రోజులుగా బద్వేల్ నియోజకవర్గం లోని ఏడు మండలాల్లో దాదాపు కొన్ని వందల మంది నాయకులు కార్యకర్తలు శ్రీ వెంకటేశ్వర స్వామికి మొక్కుకుంటున్నారు బద్వేలు టిడిపిలో చాలాకాలంగా ఇన్చార్జి విషయంపై కలకలం
రేగుతుంది ప్రస్తుత టిడిపి ఇన్చార్జి రితీష్ రెడ్డి
డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి మధ్య ఇంచార్జ్ విషయంపై గత ఆరు నెలలుగా వివాదం నడుస్తుంది పార్టీ అధిష్టానం నిర్వహించిన ఐ వి ఆర్ సి సర్వేలో సూర్యనారాయణ రెడ్డికి మొగ్గు రావడంతో ఇన్చార్జి విషయంలో వివాధం మొదలైంది ఈ వివాదం ఇప్పటికీ అలాగే ఉంది ఇన్చార్జి విషయంలో టిడిపి అధిష్టానం సూర్యనారాయణ రెడ్డి వైపు మొగ్గు చూపుతుంది ఇది అందరికీ తెలిసిన విషయమే మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పార్టీ ఇంచార్జి రితీష్ రెడ్డి లను వ్యతిరేకించే పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు ఇప్పుడు సూర్యనారాయణ రెడ్డి వద్దకు చేరారు దీంతో బద్వేల్ టిడిపి రెండు వర్గాలుగా చీలిపోయింది సూర్యనారాయణ రెడ్డికి డిసిసిబి చైర్మన్ పదవి రావడంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆమె కుమారుడు రితీష్ రెడ్డి పాత్ర ఏమాత్రం లేదని టిడిపి నాయకులు కార్యకర్తలు చెబుతుంటారు సూర్యనారాయణ రెడ్డి తన సొంత మద్దతుతో డి సి సి బి చైర్మన్ పదవి పొందారని చెబుతుంటారు రాష్ట్రంలోని ఒక మంత్రి పలువురు కాంట్రాక్టర్లు తెలుగుదేశం పార్టీలోని ముఖ్య నాయకులు సూర్యనారాయణ రెడ్డికి ఆ పదవి ఇప్పించారని చెబుతారు సూర్యనారాయణ రెడ్డి కూడా అధిష్టానం ఆదేశిస్తే బద్వేల్ టిడిపి ఇంచార్జ్ వధవి తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఇప్పటికే పలుమార్లు ఆయన చెప్పడం జరిగింది

# వికసిత్ భారత్ 2026 పోస్టర్ రిలీజ్ చేసిన

**సెంట్రల్ మినిస్టర్ బండి సంజయ్**

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




వికసిద్భారత్ కరీంనగర్ జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ 2026 పోటీలకు గాను పోస్టర్ ను సెంట్రల్ మినిస్టర్ బండి సంజయ్ రిలీజ్ చేశారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించి ఎమర్జెన్సీ పై తమ అభిప్రాయాలను ఆలోచనలను రాజ్యాంగబద్ధంగా ఏర్పడే పరిస్థితులను సవివరంగా వ్యక్తపరచాలని విద్యార్థులను ఉద్దేశించి కోరారు. వికసిద్భారత్ 2026 జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీలను 18 నుండి 25 సంవత్సరాల వయసు గల యువతి యువకులకు 50 ఇయర్స్ ఆఫ్ ఎమర్జెన్సీ: లెసన్స్ ఫర్ ఇండియన్ డెమోక్రసీ, అనే విషయంపై మూడు నిమిషాల పాటు హిందీ, ఇంగ్లీష్, తెలుగు భాషలలో మాట్లాడడానికి అవకాశం కల్పించారు. ఈ జిల్లాస్థాయి పోటీలకు ఎస్ఆర్ఆర్ గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వేదికగా ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో 28 ఫిబ్రవరి 2026 న ఉదయం 9 గంటల నుండి 6 గంటల వరకు జరుగుతాయని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ తెలిపారు. ఈ పోటీలో పాల్గొనేవారు ముందుగా మై భారత్ పోర్టల్ లో విక సిద్ భారత్ ఈవెంట్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అన్నారు. టిజిసి జిటిఏ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ. గత సంవత్సరం మాదిరిగానే విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలను నిస్సంకోచంగా వ్యక్తపరచి జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మేరా యువ భారత్ జిల్లా అధికారి ఎం. వెంకట రాంబాబు మాట్లాడుతూ. జిల్లా స్థాయిలో విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొని కరీంనగర్ జిల్లా పేరు ప్రఖ్యాతులను జాతీయ స్థాయి వరకు తీసుకెళ్లేలా తమ ప్రతిభను ప్రదర్శించాలి అన్నారు. విద్యార్థులంతా నిస్సంకోచంగా తమ అభిప్రాయాలను వ్యక్తపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ పి.నితిన్ పాఠక్, టి.రాజయ్య, మరియు వికసిత్ భారత్ జిల్లా స్థాయి పోటీల సమన్వయకర్త బి. ఎలిజబెత్ రాణి అధ్యాపకులు , ఎన్ఎస్ఎస్ పిఓలు శ్రీనివాస్ రెడ్డి, సత్య ప్రకాష్, డాక్టర్ కే అర్జున్, వెంకటేశ్వర్లు, రాజేందర్ రాజేష్ తదితర అధ్యాపకులు ఎన్ఎస్ ఎస్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫేర్వెల్ డే వేడుకలు

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



నేడు ఆళ్లగడ్డ టౌన్ లోని శ్రీ షిరిడి సాయి హై స్కూల్లో కరస్పాండెంట్ వైఎన్ సాయి ప్రభాకర్ ప్రిన్సిపాల్ మేడం శ్రీమతి శోభ రాణి గారి ఆధ్వర్యంలో ఫేర్వెల్ డే వేడుకలకు వేడుకలు సందర్భంగా ముఖ్య అతిథిగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజవర్గం అధ్యక్షులు టీ అమీర్ భాష విచ్చేసి వేడుకల సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదివి మార్చిలో జరగబోయే పదవ తరగతి పరీక్షలు ఫలితాలలో ఉన్నతశ్రేణిలో రాణించాలని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సమాజంలో సంస్కారవంతమైన పౌరులుగా రాణించి బంగారు భవిష్యత్తుకు ఎదగాలని సూచించారు ఉపాధ్య బృందం విద్యార్థి బృందం సరస్వతి పూజ నిర్వహించారు విద్యార్థుల యొక్క సాంస్కృతి కార్యక్రమంలో ఆకట్టుకున్నాయి

Postal Licence No. [illegible] 2018 - 2020
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# బాధితుల కుటుంబాలకు న్యాయం చేస్తాం..

**మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్**



**టిడిపి జిల్లా అధ్యక్షుడు భూపేష్**

**కడప బ్యూరో (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**

మండలంలో ఈనెల 5వ తేదీన అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన దళిత యువకులు సతీష్, ఓబులేష్ కేసుపై మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం బ్రహ్మంగారిమఠం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు ఆయన బాధ్యతాయుతంగా సమాధానమిస్తూ బాధితులకు న్యాయం చేస్తామన్నారు.దళితులకు అన్యాయం జరగనివ్వం..కూటమి ప్రభుత్వంలో దళితులకు పెద్దపీట వేస్తామని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో వారికి రక్షణ లేదన్న విమర్శలపై ఎమ్మెల్యే స్పందించారు. “మా ప్రభుత్వంలో కులమతాల భేదం లేదు. దళితులైనా, మరొకరికైనా న్యాయం జరగడమే మాకు ముఖ్యం. ఎవరైనా మాకు ఒక్కటే,” అని ఆయన స్పష్టం చేశారు. బాధితులు దళితులైనంత మాత్రాన నిర్లక్ష్యం వహిస్తున్నామన్న ఆరోపణల్లో వాస్తవం లేదని ఆయన పేర్కొన్నారు.

**అసెంబ్లీ సమావేశాల సమయంలోనే అధికారులకు ఆదేశాలు..**

ఈ ఘటన గురించి తనకు అసెంబ్లీ సమావేశాల ప్రారంభంలోనే సమాచారం అందిందని ఎమ్మెల్యే తెలిపారు. “విషయం తెలిసిన వెంటనే అధికారులతో మాట్లాడాను. దర్యాప్తులో జాప్యం తగదని, నిజాన్ని వీలైనంత త్వరగా వెలికి తీయాలని ఆదేశించాను. ఇది కేవలం ప్రమాదమా లేక దీని వెనుక ఏదైనా కుట్ర ఉందా అనేది నిష్పక్షపాతంగా తేల్చాలని అధికారులకు సూచించాను,” అని ఆయన వెల్లడించారు.

**కేసు దర్యాప్తులో ఉంది..**

ప్రస్తుతం ఈ కేసు పోలీసుల దర్యాప్తులో ఉందని, ఈ తరుణంలో తానేదైనా మాట్లాడటం దర్యాప్తుపై ప్రభావం చూపుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, ఒకవేళ ఇది ముందస్తు ప్రణాళికతో జరిగిన కుట్రగా తేలితే మాత్రం, ఇందులో ఎంతటి వారు ఉన్నా వదిలేది లేదని, బాధ్యులందరికీ కఠిన శిక్ష పడేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ హామీ ఇచ్చారు.

# ఆదర్శ పాఠశాల లో ఏక్ భారత్ శ్రేష్ఠ



**ఉదయం న్యూస్ రుద్రవరం**

రుద్రవరం మండలంలోని ఆదర్శ పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం లో భాగంగా అవగాహన సదస్సు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం దివాకర్ , హబీబా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సదస్సులో పంజాబీ భాష, తెలుగు భాషలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా విద్యార్థులకు వివరణ ఇచ్చారు. భాషల మధ్య ఉన్న సాంస్కృతిక, భాషా వైవిధ్యాన్ని విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు, స్కూల్ చైర్మన్ ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో జాతీయ సమైక్యత భావనను పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో 6వ, 7వ, 8వ, 9వ తరగతులకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు కార్యక్రమాన్ని ఆసక్తితో విని, ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.ఈ సదస్సు ద్వారా విద్యార్థుల్లో జాతీయ ఐక్యత, భాషా వైవిధ్యంపై అవగాహన మరింత పెరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు.

# ట్రైనీ టీచర్స్ కు సత్కారం

**రాయచోటి, ఫిబ్రవరి 26: (ఉదయం ప్రతినిధి)**



అన్నమయ్య జిల్లాలోని రాయచోటి నియోజకవర్గం లోని సంబేపల్లి

మోడల్ ప్రైమరీ స్కూల్ లో గురువారం ట్రేని టీచర్లకు అధ్యాపక బృందం ఘనంగా సత్కరించారు .గత 25 రోజులుగా టీచర్ ట్రైనింగ్ నిమిత్తము వచ్చిన ముగ్గురు ట్రైనీ టీచర్స్ కు పాఠశాల హెడ్మాస్టర్ వెంకటయ్య పసుపు కుంకుమ చీరతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు వెంకటయ్య మాట్లాడుతూ వీరు గత 25 రోజుల నుంచి పాఠశాలలో క్రమశిక్షణతో పిల్లలకు సులభతరమైన రీతిలో విద్యాబోధన చేశారని, దీర్ఘకాలంగా పాఠ్యాంశాలు గుర్తుండిపోయే విధంగా విద్యను నేర్పించారని వారిని అభినందించారు . ఈ ముగ్గురు ట్రైనీ టీచర్స్ ను మరింత ప్రోత్సహించేందుకే ఈ చిరు సత్కారాన్ని చేయడం జరిగిందని చెప్పారు . నేటి ఈ ట్రైనింగ్ టీచర్స్ రేపటి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అవుతారని అందుకు ఇప్పటినుండే డీఎస్సీకి కార్యాచరణగా సిద్ధమవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయమ్మ, రెడ్డన్న ,రెడ్డయ్య రాజు, నాగేశ్వర్ నాయక్, ఎమ్మార్సీ సిబ్బంది అయ్యి ఆర్ టి సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన గరిమ అగ్రవాల్

**శుభాకాంక్షలు తెలియజేసిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా అధికారులు**

**ఉదయం న్యూస్ రాజన్న సిరిసిల్ల ప్రతినిధి**



ఫిబ్రవరి 26 : జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్లో జిల్లా కలెక్టర్ గా గరిమ అగ్రవాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జి కలెక్టర్ గా గరిమ అగ్రవాల్ అక్టోబర్ 23 వ తేదీ 2025 న బాధ్యతలు స్వీకరించారు. గరిమ అగ్రవాల్ ను కలెక్టర్ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ కు అర్చకులు ఆశీర్వచనం అందించారు. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పలువురు జిల్లా అధికారులు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారుకార్యక్రమంలో ఏవో రామ్ రెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రావణ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టాభిషేకంలో పాల్గొన్న రాజకీయ పార్టీల నేతలు











**కడప బ్యూరో (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**

8వ తరం, 12 వ మఠాధిపతులు శ్రీ శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాములవారి పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొన్న వివిధ పార్టీలకు చెందిన రాజకీయ పార్టీల నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు . వారిలో మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు చదివి రాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి, సీనియర్ రాజకీయవేత్త మాజీ మంత్రివర్యులు డాక్టర్ డి.ఎల్ రవీంద్రారెడ్డి, మైదుకూరు మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం కమిటీ చైర్మన్ శెట్టిపల్లె రఘురామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రెడ్డెం వెంకటసుబ్బారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ రాజ్యసభ సభ్యులు రెడ్డి తులసి రెడ్డి ,జిల్లా పరిషత్ చైర్మన్ రామ గోవిందరెడ్డి, అలాగే తెలంగాణ మాజీ శాసనసభ స్పీకర్ మధుసూదనా చారి, హైదరాబాద్ సహాయ కమిషనర్ కిరణ్ కుమార్ ఆచార్యులతోపాటు మున్సిపల్ చైర్మన్లు ,జెడ్పిటిసి సభ్యులు, మండల పరిషత్తు అధ్యక్షులు, వివిధ రాజకీయ పార్టీ లకు చెందిన అనేకమంది ద్వితీయ శ్రేణి నేతలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.శ్రీ శ్రీ శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాముల వారిని ఘనంగా సన్మానించిన అన్ని రాజకీయ పార్టీల నేతలుజగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠం, కందిమల్లయ్య పుర మహా ప్రస్థానం... బ్రహ్మంగారిమఠంలో 8వ తరం,12 వ మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాములవారి పట్టాభిషేక మహోత్సవం గురువారం తృతీయహ్నికము లో కన్నుల పండుగగా,అంగరంగ వైభవంగా జరిగింది. స్వామి వారికి కిరీటి ధారణ చేసి గణంగా పట్టాభిషేకం నిర్వహించారు వారి ప్రతినిధి నొస్సం దత్తాత్రేయ, కాబోయే మేనేజర్ పి పి ఎన్ ప్రసాద్, వీరంభట్లయ్య ల ఆహ్వానం మేరకు..మఠాధిపతుల వారి పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొని మఠాధిపతి ల వారు శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాములవారిని పట్టు శాలువల తో భారీ పూల మాలలతో ఘనంగా సన్మానించారు.పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా ఈ సందర్భంగా వారు అభివర్ణించారు.

వారి పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొని శ్రీశ్రీశ్రీ జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కృపకు పాత్రుడయునట్లు ఆయా సందర్భాలలో ఆయా పార్టీల నేతలు పేర్కొన్నారు.. మఠాధిపతల సోదరుడు నొస్సం దత్తాత్రేయ స్వామివారు దగ్గరుండి శ్రీ పోతులూరు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దర్శనం చేయించారు. అనంతరం వీరం భట్లయ్య స్వామి దత్తాత్రేయ స్వామివారు ఆయా నేతలను సమయ భావాన్ని బట్టి కొందరికి నూతనంగా పదవి స్వీకారం చేపట్టిన మఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాములవారు సన్మానించగా మరి కొంతమంది నేతలకు మఠాధిపతి తమ్ముళ్లయిన దత్తాత్రేయ పి పి ఎన్ ప్రసాద్ వీరంభట్ల కూడా సన్మానించారు. ఆయా సందర్భంలో ఆయా నాయకుల వెంట ఆయా పార్టీలకు చెందిన ముఖ్యమైన ద్వితీయ శ్రేణి నేతలు అందరూ పాల్గొన్నారు.



# ఘనంగా బడే సాహెబ్ ఖాద్రి ఉరుసు మహోత్సవం.

**ఉదయం న్యూస్ సి. బెలగల్ ఫిబ్రవరి 26.**

మండల పరిధిలోని పలుకుదొడ్డి గ్రామంలో జర్ జరీబడే సాహెబ్ ఖాద్రి మరియు బిబి ఫాతిమాల 80వ ఉరుసు మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా దర్గా పీఠాధిపతులు సయ్యద్ మసూద్ భాష, సయ్యద్ చాంద్ బాషా ఇంటి నుండి గంధం కార్యక్రమాన్ని తెల్లవారుజామున 4.30 ప్రారంభించి ఉదయం 7 గంటలకు ముగించారు. ఈ గంధం కార్యక్రమం గ్రామంలోని పుర వీధుల గుండా మేళతాళాలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించి గ్రామంలోని ప్రజలు స్వామివారికి కాయ కర్పూరాలు అందజేసి తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం దర్గా పీఠాధిపతులు చదివింపుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ తో ప్రొఫెసర్ కోదండరాం తెలంగాణ ఉద్యమకారుల సమావేశం:



**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం.ప్రజా పాలన ప్రభుత్వంలో తెలంగాణ ఉద్యమకారుల హామీలు నెరవేర్చడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందన్న మంత్రి పొన్నం ప్రభాకర్.తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి త్వరలో ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేయనుందన్న మంత్రి పొన్నం ప్రభాకర్.కమిటీకి సంబంధించిన విధి విధానాలు ఉద్యమకారుల హామీలు తదితర అంశాలపై మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రొఫెసర్ కోదండరాం ఉద్యమకారుల చర్చించారు.

# సంస్కారం:జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు మనుమడు



వడ్డేపల్లి ఇషాన్ రాణా

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

వడ్డేపల్లి ఇషాన్ రాణా తాత ను అడుగుతూ తాతా తాతా ఒక అనుమానం అడగనా,అడుగురా చంటీ ఆడిగితేనే కదా అనుమానం తీరేది.ఏం లేదు తాతా రోజూ నువ్వు కుళాయి నీళ్లతో స్నానం చేస్తున్నావ్ కదా, మరి స్నానం చేస్తున్నప్పుడు నువ్వు ఓం గంగైచ యమునై చైవ-కృష్ణా గోదావరీ సరస్వతి నర్మదా సింధు కావేరీ-జలేస్మిన్ సన్నిధిం కురు. అని ఎందుకు చదువుతావు?నువ్వేమి గంగ నీటి తోనో గోదావరి నీటి తోనో స్నానం చెయ్యడం లేదు కదా?మంచి ప్రశ్న వేశావు ఇషాన్ రాణా. సరే జవాబు విను నాన.మన పూర్వీకులు ఏ పని చేసినా ఒక ఆశావహ దృక్పథం అంటే పాజిటివ్ ఆలోచనతో చేస్తే ఆ పని ఫలితం కూడా పాజిటివ్ గా వుండే అవకాశం మెరుగు పడుతుంది అని తెలుసుకొని మన రోజూ వారీ జీవన విధానంలో కూడా అలా పాజిటివ్ గా ఆలోచించే విధంగా కార్యక్రమాలులో లేదా అలవాట్లులో చేప్పించారు. మీ నానఅమ్మ చూడు..బియ్యం అయిపోయాయి అని చెప్పదు. నిండుకున్నాయి అని అంటుంది.

అలాగే దీపం ఆరిపోయింది అనదు, ఘనం అయింది లేదా దీపం కొండెక్కింది అంటుంది

నల్ల పూసల గొలుసు లేదా మంగళ సూత్రం తెగితే, గొలుసు పెరిగింది అంటుంది. కానీ తెగింది అని అనదు.ఇలా ప్రతీదీ పాజిటివ్ గానే చెపుతుంది తప్ప నెగటివ్ గా చెప్పదు.

ఇప్పుడు నువ్వు అడిగిన ప్రశ్న తీసుకుంటే,

మనకి గంగ యమునా గోదావరి వంటి నదులను పవిత్రంగా భావిస్తాం వాటిని దైవాలుగా కూడా కొలుస్తాం వాటి నీరు వాడుక కూడా ఆరోగ్యంగా భావిస్తాం. కానీ అన్ని ప్రదేశాల్లో ఆ పవిత్ర నదులు ఉండవు కదా, అందుకే అసలు నీటికే గంగమ్మ అని పేరు పెట్టేసుకున్నాం. అలాగే నీటితో జీవితాలు పెనవేసుకున్న బెస్తవారిని గంగపుత్రులు అంటాం. అంటే గంగ వంటి పవిత్ర నదులు మన జీవితాల్లో ఎంతగా పెనవేసుకున్నాయో చూశావు కదా ఇషాన్ రాణా.

నేను కుళాయి నీళ్ల తోనో, చేరువులోనో, యేటి నీళ్ల తోనో స్నానం చేస్తున్నప్పుడు కూడా ఈ శ్లోకం పఠించో లేక ఒక దండం పెట్టో ఆ నీటిని పవిత్ర గంగజాలంగా భావించి స్నానం చేస్తున్నాను అన్న మాట. అలా భావించడం వల్ల మనం మానసికంగా ఒక పాజిటివ్ శరీరానికి ఇస్తున్నాం. అంటే ఈ నీరు పవిత్ర గంగాజలంతో సమానం. నా ఆరోగ్యానికి హాని కలుగకుండు గాక అని.

అంటే అలా అనేసుకుంటే అవి నిజంగా గంగ, గోదావరి నీళ్ళు అయి పోతాయా తాతా అని నువ్వు అడగవచ్చు. ఇషాన్ రాణా. దీనికి నేను ఉదాహరణ చెపుతాను.

మా చిన్నప్పుడు రైల్లో వెళుతున్నప్పుడు తాగడానికి నీరు ఇలా మినరల్ వాటర్ బాటిల్స్ లో దొరికేది కాదు,ప్లాట్ ఫామ్స్ మీద కుండలతో ఆ తరువాత కుళాయిలు ఆ తరువాత కూలర్స్ లో అందించేవారు. అదే నీరు భయపడకుండా తాగేవారం. ఇప్పుడు చేతిలో కాస్త డబ్బు ఉంటే ఆ నీరు తాగడానికి భయపడుతున్నాం. అందుకని 20 పెట్టి ఒక లీటర్ నీళ్లు కొనుక్కొని తాగుతున్నాం.

# సిద్దిపేట పురపాలక సంఘం 2026-27 సంవత్సరంకు మొత్తం బడ్జెట్: 181.99 కోట్లు

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



గురువారం సిద్దిపేట పురపాలక సంఘం లో జరిగిన బడ్జెట్ సమావేశాలకు జిల్లా కలెక్టర్ కె. హైమావతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశం మున్సిపల్ చైర్పర్సన్ కడవెర్గు మంజుల రాజనర్సు, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు మరియు మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ ఆధ్వర్యంలో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకట్రావ్ బడ్జెట్ ప్రసంగము చేయగా కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు ఆమోదించడం జరిగింది.2026-2027 బడ్జెట్ వివరాలు:2026-2027 సంవత్సరానికి సంబంధించిన 181.99 కోట్ల అంచనాల బడ్జెట్ ను మున్సిపల్ చైర్పర్సన్ మంజుల రాజనర్సు సమావేశ మందిరంలో ప్రవేశపెట్టగా పాలకవర్గం సభ్యులు ఏకగ్రీవంగా తమ ఆమోదాన్ని తెలియజేసారు.మొత్తము అంచనా వేసిన ఆదాయం 2026-27 సంవత్సరానికి గాను రూ 181 కోట్ల 99 లక్షల 50 వేలు కాగా 2026 -27 ఆర్థిక సంవత్సరానికి చేయబోయు అంచనాల వ్యయం 181 కోట్ల 93 లక్షలు. మిగులు వ్యయం 6.10 లక్షలు. మొత్తము సాధారణ ఆదాయం 52.96 కోట్లుగా కేటాయించారు.

మొత్తము సాధారణ వ్యయం 52. 93 కోట్లుగా కేటాయించారు. సాధారణ వ్యయములో 1/3 వంతు వెనుకబడిన మురికివాడల, విలీన గ్రామాలు మొదలగు మౌళిక వసతుల అభివృద్ధికి 2.73 కోట్లు కేటయించారు.మొత్తము సాధారణ బడ్జెట్ లో 10 శాతం హరిత బడ్జెట్ కు 5.29 కోట్లు కేటయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.సిద్దిపేట మున్సిపాలిటీ 2026-27 సంవత్సరానికి బడ్జెట్ అంచనాలను ప్రతిపాదించడం జరిగింది. దీనికి సంబంధించి సాధారణ ఆదాయం ఇతరత్ర మార్గాల ద్వారా మున్సిపాలిటీకి వచ్చే ఆదాయ వ్యయాలను బడ్జెట్ లో సంపూర్ణంగా వివరించడం జరిగింది.



# ఈ ఫుడ్స్ పిల్లలకి పెడితే ఎదుగుదల బాగుంటుందట..

ఎదిగే పిల్లలకి పోషకాహారం చాలా మంచిది. అప్పుడే వారు ఎదుగుదల బాగుంటుంది. అయితే, ఏ వయసులో ఏ ఫుడ్ పెట్టాలి. దీని వల్ల కలిగే లాభాలు ఏంటో పూర్తి వివరాలు ఏంటో తెలుసుకోండి.

పిల్లలు పెరిగేకొద్దీ వారు ఘనమైన ఆహారాన్ని బాగా నమిలి తినాలి. ఐదు సంవత్సరాల తర్వాత, వారి ఆహారంలో పిండి పదార్థాలు, పండ్లు, కూరగాయలు, ప్రోటీన్స్, పాలు, పాల పదార్థాలు ఇవ్వాలి. పిల్లల బ్రెయిన్‌కి ఆరోగ్యకరమైన కొవ్వులు, ఎముకలకి కాల్షియం, కూరగాయలు, అన్ని విటమిన్లు, ఖనిజాలు అవసరం. అందుకే వీటిని అందించాలి.

గుడ్లు.. గుడ్డులో 6 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఇది విటమిన్ డి, విటమిన్ బి12, ఐరన్ కూడా అందిస్తుంది. గుడ్లు పిల్లల బ్రెయిన్ డెవలప్‌మెంట్‌కి సాయపడే ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కలిగి ఉంటాయి. ఫ్యాట్ పెరుగుతుందని భయపడాల్సిన అవసరం లేదు. సంతృప్త, ట్రాన్స్ ఫ్యాట్స్ గుడ్ల కంటే చెడు కొలెస్ట్రాల్‌ని పెంచుతాయి. ఇది పిల్లలకి బెస్ట్ బ్రేక్‌ఫాస్ట్ అని చెప్పొచ్చు. అయితే, ఏడాది లోపు ఉన్నవారికి గుడ్లు వద్దని డాక్టర్స్ చెబుతుంటారు. అయితే, 2020 అమెరికన్ అకాడమీ ఆఫ్ అలర్జీ ఆస్తమా ఇమ్యునాలజీ పిల్లలకి సాలిడ్ ఫుడ్ ఇచ్చే టైమ్‌లో గుడ్లు ఇవ్వొచ్చు. దీని వల్ల ఫుడ్ అలర్జీలు నివారిస్తాయి.

స్వీట్ పొటాటో.. శిశువుకి 6 నెలల వయస్సు ఉన్నప్పుడు స్వీట్ పొటాటో ఇవ్వొచ్చు. 16 నెలల వయసులో కూడా వారు తినడానికి ఇష్టపడతారు. %ఖూణాూ% ప్రకారం, విటమిన్ ఎ, ఫైబర్, పొటాషియంని తయారు చేయడానికి బాడీకి ఉపయోగపడే బీటా కెరోటిన్, పొటాషియం తగినంతగా తీసుకోవడం వల్ల ఫ్యూచర్‌లో పిల్లలని ఆరోగ్యంగా ఉంచడానికి సాయపడుతుంది. దీనిని ఉడకబెట్టి తినిపించడం మంచిది. ఎముకల్లో బలాన్ని పెంచడంలో సాయపడుతుంది. ఇందులో కాల్షియం, విటమిన్ డి పుష్కలంగా ఉంటాయి. ప్రకారం, 8 ఔన్స్ మొత్తం ఆవు పాలలో విటమిన్ ఫాస్ఫరస్, పొటాషియం ఎక్కువగా ఉంటాయి. 8 గ్రాముల ప్రోటీన్ కూడా ఉంటుంది. సంవత్సరంలోపు పిల్లలకు ఆవుపాలు ఇవ్వొద్దు. 2 సంవత్సరాల వయస్సు వరకూ పాలు ఇవ్వడం మంచిది. కానీ, సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం, రోజుకి 16 ఔన్సుల కంటే తక్కువగా ఉంచండి.పాలు తక్కువ మొత్తంలో ప్రోటీన్స్, తక్కువ స్థాయిలో విటమిన్స్, కాల్షియం, విటమిన్ డి వంటి ఖనిజాలను కూడా అందిస్తుంది. సోయా పాలలో ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో కాల్షియం, విటమిన్ డి పుష్కలంగా ఉంటుంది. ఇలాంటి ఫుడ్స్ పిల్లలకి పెట్టడం వల్ల పిల్లల ఎదుగుదలకి హెల్ప్ చేస్తాయి. అదే విధంగా, ఇలాంటి ఫుడ్స్ పెట్టే ముందు డాక్టర్ సలహాతో ఇవ్వడం మంచిది. దీని వల్ల పిల్లలకి ఎలాంటి సమస్యలు రాకుండా ఉంటాయి.

# శీతాకాలం దుంప కూరగాయల తింటే..





శీతాకాలం ఇమ్యూనిటీని బలంగా ఉంచుకోవడానికి.. కొన్ని దుంప కూరలు మన డైట్‌లో చేర్చుకోవాలని నిపుణులు చెబుతున్నారు. శీతాకాలం ఈ దుంప కూరగాయల తింటే.. ఇమ్యూనిటీ పెరుగుతుంది, అనారోగ్యాలకు చెక్ పడుతుంది..! దుంప కూరలు అనగానే మనకు ముందుగా బంగాళదుంపే గుర్తొస్తుంది. అలానూ కాదు.. దుంప కూరల ఫ్యామిలీలో చాలానే కూరగాలు ఉన్నాయి. దుంప కూరలు అంటే మొక్క అడుగుభాగంలో భూగర్భంలో పెరిగేవి. ఉల్లిపాయలు, సెలెరీ రూట్, బీట్రూట్, క్యారెట్లు, పార్స్నీ, చిలగడదుంపలు, బంగాళదుంపలు ,అల్లం, పసుపు ఈ లిస్టోకి వస్తాయి. దుంపలు భూభాగంలో ఉండి.. మిగిలిన మొక్కకు ఆహారం ఇవ్వడానికి నీరు, పోషకాలు గ్రహిస్తాయి. ఈ దుంప కూరలు మనం తీసుకున్నప్పుడు.. ఆ పోషకాలు మన శరీరానికి అందుతాయి. దుంప కూరల్లో మన శరీరానికి అవసరమైన విటమిన్లు, మినరల్స్, డైటరీ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ పోషకాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. శీతాకాలం అనారోగ్యాల నుంచి రక్షణ పొందడానికి ఈ కూరగాయలు సహాయపడతాయి. దుంప కూరగాయల్లోని యాంటీఆక్సిడెంట్లు.. రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. శీతాకాలం ఎక్కువగా ఎటాక్ చేసే ఇన్ఫెక్షన్లు, జలుబు, ఫ్లూ వంటి అనారోగ్యాల నుంచి మనల్ని కాపాడతాయి. శీతాకాలం మన డైట్ ఎలాంటి దుంప కూరలు చేర్చుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

క్యారెట్.. క్యారెట్‌లో ఎ, సి, కె, బి విటమిన్లు, ఐరన్, క్యాల్షియం, పొటాషియం వంటి పోషకాలు ఉంటాయి. క్యారెట్‌లో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. క్యారెట్‌లోని బీటా కెరోటిన్ కంటి చూపును ప్రోత్సహిస్తుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది, ఇన్ఫెక్షన్ల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. ఫైబర్ జీర్ణక్రియకు మేలు చేస్తుంది. క్యారెట్‌లోని విటమిన్ సి, బీటాకెరోటిన్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా మెరిసేలా చేస్తాయి.

చిలగడదుంప.. చిలగడ దుంపల్లో బీటా-కెరొటిన్, విటమిన్-ఈ, సి, బి-6, పొటాషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఉండే కెరొటినాయిడ్స్, విటమిన్ ఏ వంటివి కంటిచూపుని మెరుగుపరుస్తాయి. వ్యాధినిరోధక శక్తి పెంపొందిస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌తో పోరాడి వృద్ధాప్య ఛాయల్నీ తగ్గిస్తాయి. దీనిలోని పోషకాలు రోగ నిరోధక వ్యవస్థకు కీలకమైన తెల్లరక్తకణాల ఉత్పత్తికి సాయపడతాయి.

టర్నిప్స్.. టర్నిప్‌లలో కేలరీలు తక్కువగా ఉంటాయి, ఫైబర్, విటమిన్ సి, పొటాషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియలో సహాయపడతాయి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి, శరీరంలో మంటను తగ్గించడానికి సహాయపడ తాయి. బరువు తగ్గాలనుకునేవారు.. వారి డైట్‌లో ఇవి కచ్చితంగా చేర్చుకోవాలి. పార్స్నిప్స్‌లో ఫైబర్, విటమిన్ సి, కె అధికంగా ఉంటాయి. ఫోలేట్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి, రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి, కంటి చూపును మెరుగుపరుస్తాయి. బీట్‌రూట్.. బీట్‌రూట్‌లో నైట్రేట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎక్కువ సమయం పాటు శక్తినిస్తాయి. ఈ దుంపలో ఐరన్ ఎక్కువ మోతాదులో ఉంటుంది. ఇది రక్త హీనత రాకుండా చూస్తుంది. బీట్‌రూట్ రసం చక్కటి డిటాక్స్‌లా పనిచేస్తుంది. కడుపు లోని ఆమ్లాలను క్రమబద్ధీకరించి జీర్ణక్రియ సాఫీగా సాగేలా చూస్తుంది.

# ఆయాసం ఎక్కువగా వస్తుందా..?



క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ భారతదేశంలో మరణాలకు రెండవ ప్రధాన కారణం. దేశంలో కనీసం 50 మిలియన్ల మంది ప్రజలను క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ ప్రభావితం చేస్తుంది. ఇది ఊపిరితిత్తుల వాయుమార్గాలను (ట్యూబ్స్), ఊపిరితిత్తుల పరేన్చైమా (కణజాలం) ప్రభావితం చేసే వ్యాధి. ఇందులో ఊపిరితిత్తులు మనకు అవసరమైనంత గాలిని లోనికి తీసుకోలేవు. రెండు రకాలు ఉంటుంది.. ఎంఫెసీమా. ఇందులో ఊపిరితిత్తుల లోపలి కణజాలం క్షీణిస్తుంది.

2. క్రానిక్ బ్రాంకైటిస్. ఇందులో శ్వాసమార్గాలు చికాకుకు గురవుతాయి. వాపు లక్షణాలూ కనిపిస్తాయి. సీవోపీడీ బారినపడ్డ చాలామందిలో ఇవి రెండూ కలిసే ఉంటాయి. క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ రావడానికి.. స్మోకింగ్ ప్రధాన కారణం. సీవోపీడీ బాధితుల్లో సుమారు 25% మంది పొగతాగనివారే. ఇతరులు వదిలిన పొగను పీల్చటం కూడా సీవోపీడీకి దారితీయొచ్చు. వయసు, లింగ భేదం, చేసే పని, నివసించే చోటు వంటివీ దీనికి కారణాలు కావొచ్చు. ఇది మహిళల్లో, 40 ఏళ్లు పైబడినవారిలో ఎక్కువగా కనిపిస్తుంటుంది. రసాయనాల పొగలు, దుమ్ము వంటి వాటికి ఎక్కువకాలం ప్రభావితం కావటంతోనూ ముప్పు పెరగొచ్చు. గాలి కాలుష్యం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో నివసించేవారి ఊపిరితిత్తుల్లో ఎంఫెసీమా మాదిరి లక్షణాలు కనిపిస్తున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.

ఈ లక్షణాల కనిపిస్తాయ్.. వల్ల వ్యక్తులకు ఊపిరి ఆడకపోవడం, ఊపిరితిత్తుల నుంచి శ్లేష్మం ఎక్కువగా ఉత్పత్తి అవ్వడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. మొదట్లో కాస్త కష్టమైన పనులు (వేగంగా నడవటం వంటివి) చేసినప్పుడు ఆయాసం వస్తుంటుంది. ఆ తర్వాత అలవాటులేని పనులు (మెట్లు ఎక్కటం వంటివి) చేసినప్పుడు శ్వాస కష్టమైపోతుంటుంది. అనంతరం చిన్న చిన్న పనులు, రోజువారీ పనులు (స్నానం, తల దువ్వుకోవటం వంటివి) చేసుకోవాలన్నా ఆయాసం వేధిస్తుంది. చాలామంది వయస్సు మీద పడిన తర్వాత.. సమస్య ఎదురవుతుంది. ఈ లక్షణాలను ఆస్తమాగా అనుకుని నిర్లక్ష్యం చేస్తారు. సీవోపీడీలో ముఖ్యమైన లక్షణం దగ్గు. కళ్లె కూడా పడుతుంది. నిర్ధరణ.. సీవోపీడీ నిర్ధరణకు ప్రధాన పరీక్ష స్పైరోమెట్రీ. ఇందులో ఒక గొట్టంలోకి గాలిని ఊదాల్సి ఉంటుంది. దీంతో ఊపిరితిత్తుల సామర్థ్యం బయటపడుతుంది. కొందరికి ఎక్స్‌రే, స్కానింగ్, రక్త పరీక్షల వంటివీ అవసరమవ్వచ్చు. జబ్బు తీవ్రతను గుర్తించటానికివి ఉపయోగపడతాయి. చికిత్స.. సీవోపీడీని నయం చేసే చికిత్సలేవీ లేవు. కానీ జబ్బు త్వరగా ముదరకుండా చూసుకోవచ్చు. శ్వాస మార్గాలను విప్పార్చే, వాపు ప్రక్రియను తగ్గించే మందులతో శ్వాస తీసుకోవటం తేలికవుతుంది. పనులు హాయిగా చేసుకోవటానికి వీలవుతుంది. సమస్య తీవ్రమైనవారికి ఆక్సిజన్ చికిత్స అవసరం.

# చలిలోనూ చర్మం మెరుస్తుంది

చలికాలంలో చర్మ సౌందర్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. కానీ, ఈ టైమ్‌లోనే ఎక్కువ చర్మ సమస్యలు వస్తుంటాయి. అవి రాకుండా ఉండాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. వీటి వల్ల చర్మ సమస్యలు చాలా వరకూ దూరమవుతాయి. చలికాలంలో చర్మ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. మన చర్మం ముందులా ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. చలికాలంలో పగుళ్ళు ఏర్పడతాయి. సబ్బుతో క్లీన్ చేసిన వెంటనే తెల్లగా తేలుతుంది. ముఖ్యంగా పెదాలు, అరచేతులు, పాదాల పగుళ్ళు ఏర్పడతాయి. కాబట్టి, చలికాలం మొదలవ్వగానే చర్మ సంరక్షణపై ఎక్కువ కేర్ తీసుకుంటే చర్మ పగుళ్ళు ఉండవు. అందుకోసం చర్మాన్ని కాపాడేందుకు కొన్ని టిప్స్ ఉన్నాయి.



పగిలిన పెదాలు.. చలికాలంలో నీరు ఎక్కువగా తాగాలి. అప్పుడే పెదాల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఎందుకంటే, మీ పెదాల చుట్టూ ఉన్న స్కిన్ డ్రైగా మారి పగిలిపోతుంది. ఇలాంటప్పుడు మీరు లిప్ స్క్రబ్‌లా వాడాలి. తర్వాత కావాలంటే లిప్‌స్టిక్ వేసుకోవచ్చు. స్క్రబ్ చేయకుండా లిప్‌స్టిక్ వేస్తే పెదాల దెబ్బతింటాయి. చలికాలంలో ముఖం డ్రైగా మారి మృతకణాలు పెరుగుతాయి. ఇలా కాకుండా ఉండాలంటే మాయిశ్చరైజర్‌ని రెగ్యులర్‌గా అప్లై చేయాలి. మీ చర్మ రకాన్ని బట్టి మాయిశ్చరైజింగ్ మాయిశ్చరైజర్‌ని వాడితే మీ చర్మం హైడ్రేటేడ్‌గా ఉండి పొడిగా మారదు. మిగతా సమయాల్లో కంటే ఈ టైమ్‌లో చాలా మంది వేడి నీటితో స్నానం చేస్తారు. కానీ, ఇలా ఎక్కువగా చలి నీటితో స్నానం చేస్తే చర్మం పొడిబారడమే కాకుండా చర్మ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని. ఎందుకంటే, వేడి నీరు సహజ సిద్ధమైన నూనెని తగ్గిస్తుంది. దీని వల్ల చర్మంలో తేమ స్థాయి మునుపటిలా ఉండదు. ఇది మీ చర్మాన్ని కఠినంగా మారుస్తుందని చెప్పొచ్చు. చలికాలంలో మీ ముఖం, చేతులు మాత్రమే కాకుండా అరచేతులపై ఉన్న చర్మం కూడా ఊడిపోతుంది. ముఖ్యంగా కొంతమందికి అరచేతి చర్మం ముడతలు పడుతుంది. కాబట్టి, మీ చర్మాన్ని మృదువుగా ఉంచేందుకు హ్యాండ్ క్రీమ్ అప్లై చేయండి. ఇందుకోసం స్కిన్ స్పెషలిస్ట్‌ని కన్సల్ట్ చేయాలి. మాయిశ్చరైజర్.. చలికాలంలో చర్మ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, మీకు మాయిశ్చరైజర్ కూడా అవసరమే. కాబట్టి స్నానం చేసిన తర్వాత, ఫేస్ వాష్ వాడాక చర్మానికి మాయిశ్చరైజర్ అప్లై చేయడం మర్చిపోవద్దు. మీ చేతులని టవల్‌తో క్లీన్ చేయండి. తర్వాత ఫేస్ సీరమ్, మాయిశ్చరైజర్, బాడీ లోషన్ రాయాలి.



# మైక్రోవేవ్‌లో వేడి కూడా చేయొద్దు



ఈ రోజుల్లో మైక్రోవేవ్ అవెన్ దాదాపు అందరి ఇంట్లోనూ ఉంటుంది. ఫుడ్ వేడి చేయడానికి, బేకింగ్, గ్రిల్ చేయడానికి, కొన్ని ఫుడ్స్ వండటానికి దీన్ని వాడుతుంటారు. మైక్రోవేవ్ అవెన్ వంట చాలా ఈజీగా అయిపోతుంది, మన టైమ్ కూడా సేవ్ చేస్తుంది. దీంతో చాలా మంది దీన్ని వాడుతున్నారు. అయితే, కొన్ని రకాల ఫుడ్స్ మైక్రోవేవ్ అవెన్‌లో వండకూడదని నిపుణులు అంటున్నారు.

ఫ్రీజ్ చేసిన మాంసం.. మనలో చాలామంది మాంసాహారాన్ని ఫ్రీజర్‌లో స్టోర్ చేసుకుంటూ ఉంటారు. అయితే ఇలాంటి చల్లటి పదార్థాల్ని అవెన్‌లో పెట్టి వేడిచేసుకోవడం, వండుకోవడం.. వంటివి చేస్తే అవి పదార్థాన్ని సమానంగా వేడి చేయలేవు. అక్కడక్కడా చల్లదనం అలాగే ఉండిపోతుంది. ఆ ప్రదేశంలో బ్యాక్టీరియా వృద్ధి చెందు తుంది. ఇది అనారోగ్యాల ముప్పును పెంచుతుంది. అలాగని గది ఉష్ణోగ్రత వద్ద ఉన్న మాంసాహారాన్ని అవెన్ కంటే స్టౌ మీదే వండుకోవడం వల్ల అందులోని పోషకాలు అంతగా తగ్గవని నిపుణులు అంటున్నారు.




అన్నం వండొద్దు.. అవెన్‌లో అన్నాన్ని వండితే.. అందులోని అనే బ్యాక్టీరియా అన్నాన్ని విషపూరితం చేసే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. దీని కారణంగా.. అజీర్తి, ఇతర జీర్ణ సంబంధిత సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంది. మిగిలిపోయిన అన్నాన్ని కూడా మైక్రోవేవ్‌లో వేడి చేయడం మంచిది కాదని నిపుణులు అంటున్నారు.




ప్రాసెస్ చేసిన మంసం. ప్రాసెస్ చేసిన మాంసం మైక్రోవేవ్ అవెన్ రేడియేషన్‌కి గురైనప్పుడు కొలెస్ట్రాల్ ఆక్సిడేషన్ ప్రొడక్ట్స్ గా రూపాంతరం చెందుతుంది. ఈ తరహా కొవ్వులు కరొనరీ ఆర్టరీ డిసీజ్ కు దారితీస్తాయి. దీంతో గుండె ఆరోగ్యం దెబ్బతింటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పుట్టగొడుగులు వద్దు.. పుట్టగొడుగలను మైక్రోవేవ్‌లో వండినా, ఉడికించినా, వేడి చేసినా దానిలో పోషకాలు నాశనం అవుతాయి. మైక్రోవేవ్‌లోని ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ రేడియేషన్ కారణంగా పుట్టగొడుగుల్లోని పోషకాలు పోతాయి. కోడిగుడ్లను తక్కువ సమయంలో ఉడికించడానికి కొంతమంది అవెన్ వాడుతుంటారు. మైక్రోవేవ్‌లో గుడ్లను ఎక్కువ ఉష్ణోగ్రతలో ఉడికిస్తారు. ఇలా చేస్తే.. అందులోని కీలక పోషకాలు పోతాయి.









# గొడవలు రావడానికి ఇవే 4 ప్రధాన కారణాలు..

కపుల్స్ మధ్య చిన్నా, పెద్ద గొడవలు అవుతూనే ఉంటాయి. వీటిని ఎలా సాల్వ్ చేయాలో ముందు నుంచే ఆలోచించాలి. లేకపోతే ఈ గొడవలే చినికి చినికి గాలివానలా మారి విడాకుల వరకూ వెళ్తున్నాయి. అలా కాకుండా ఉండాలంటే వచ్చే సమస్యలు ఏంటి? వాటిని ఎలా పరిష్కరించాలో తెలుసుకుందాం. మాటలనడం.. గొడవలు అయినప్పుడు ఒకరినొకరు మాటలనుకోవడం చాలా కామన్. ఒకరు అంటుంటే మరొకరు ఆ మాటలు తీసుకోకుండా మరికొన్ని అంటారు. ఇవన్నీ అగ్గి రాజేసినట్టు గొడవ పెద్దదవ్వడానికి కారణమవుతుంది. అలా కాకుండా ఉండాలంటే ఒకరు మాటలన్నప్పుడు మౌనంగా ఉండడం, వాదన తగ్గించడం మంచిది. అర్థం చేసుకోకపోవడం.. చాలా గొడవలకి కారణం అర్థం చేసుకోకపోవడం. భార్య ఏం ఆలోచిస్తుందో భర్త ఆలోచించడు. భర్త ఏమనుకుంటున్నాడో భార్య ఆలోచించదు. దీంతో ఇద్దరి ఆలోచనలు వేరు. అది అర్థం కాకనే గొడవలు జరుగుతాయి. కాబట్టి, ఎదుటివారు ఏం చెబుతున్నారో అర్థం చేసుకవడం ముఖ్యం. పోల్చడం.. ఇది కూడా గొడవలకి పెద్ద కారణమే. దంపతుల్లో ఎవరో ఒకరు తమ పార్టనర్‌ని పొరుగువారితో పోల్చడం మంచిది. ప్రతి ఒక్కరూ కూడా ప్రత్యేకమే. ప్రతి ఒక్కరిలో ఒక్కో రకమైన లక్షణాలు ఉంటాయని గ్రహించి ముందుగా ఒకరినొకరు పోల్చుకోవడం మానేయండి. బ్లాక్ మెయిలింగ్.. బ్లాక్ మెయిలింగ్ కూడా సంబంధాల్లో చిచ్చుపెట్టడానికి ప్రధాన కారణం. అది ప్రేమైనా ఏ రకమైనా బంధమైనా బ్లాక్ మెయిల్ చేయడం వల్ల రిలేషన్ షిప్‌లో గొడవలకి ప్రధాన కారణం. కాబట్టి, ఎప్పుడు కూడా అలా కాకుండా ప్రేమగా ట్రీట్ చేయడం మంచిది.



# వారంతా కొత్త ఫాస్ట్‌ట్యాగ్ తీసుకోవాలి..




వాహనదారులకు బిగ్ అలర్ట్. ఎవరైతే పేటీఎం ఫాస్‌ట్యాగ్ వినియోగిస్తున్నారో వారికి కీలక సూచనలు చేసింది జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఎన్‌హెచ్‌ఏఐ. ఈనెల 15వ తేదీ లోపు అంటే రేపటి లోపు మరో బ్యాంక్ నుంచి కొత్త పాస్ట్ ట్యాగ్ కొనుగోలు చేయాలని కోరింది. ఫాస్ట్‌ట్యాగ్ వినియోగిస్తున్న వాహనదారులకు బిగ్ అలర్ట్. ఎవరైతే పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ ఫాస్ట్ ట్యాగ్ వినియోగిస్తున్నారో వారంతే ఈనెల 15వ తేదీలోగా మరో బ్యాంక్ నుంచి కొత్త ఫాస్ట్ ట్యాగ్ తీసుకోవాలని సూచించింది నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (%చీనాూ×%). దీంతో టోల్ ప్లాజాల వద్ద పెనాల్టీలు, రెట్టింపు ఫీ చెల్లించాల్సిన పరిస్థితుల నుంచి తప్పిచుకోవచ్చని పేర్కొంది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్‌బీఐ విధించిన ఆంక్షలు మార్చి 15వ తేదీ తర్వాత అమలులోకి రానున్నాయి. దీంతో పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ సేవలన్నీ నిలిచిపోతాయి. ఈ క్రమంలోనే ఎన్‌హెచ్‌ఏఐ పేటీఎం ఫాస్ట్ ట్యాగ్ వినియోగదారులకు కీలక సూచనలు చేసింది.

ఆర్‌బీఐ ఆంక్షల నేపథ్యంలో పేటీఎం ఫాస్ట్ ట్యాగ్ వినియోగదార్లు ఈ నెల 15 తర్వాత తమ బ్యాలెన్స్ టాపప్ లేదా రీఛార్జ్ చేసుకోలేరు. అయితే, పేటీఎం ఫాస్ట్ ట్యాగ్ లో బ్యాలెన్స్ ఉంటే దానిని మార్చి 15 తర్వాత కూడా ఉపయోగించుకునే వీలుంటుంది. కానీ, సరిపడా బ్యాలెన్స్ లేని సందర్భంలో పెనాల్టీలు లేదా రెట్టింపు ఫీజులు కట్టాల్సి వస్తుందని గుర్తుంచుకోవాలి. ఏవైనా సందేహాలు ఉంటే పేటీఎం పాస్ట్ ట్యాగ్ వినియోగదార్లు తమ బ్యాంకులను సంప్రదించాలని లేదంటే ఇండియన్ హైవేస్ మేనేజ్‌మెంట్ కంపెనీ వెబ్ సైట్లోని ప్రశ్నలు- సమాధానాలను పరిశీలించొచ్చని ఎన్‌హెచ్‌ఏఐ సూచించింది.

పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ (పీపీబీఎల్) వినియోగదార్లతో పాటు వ్యాపారులు తమ బ్యాంక్ అకౌంట్లను మార్చి 15వ తేదీ లోపు ఇతర బ్యాంకులకు మార్చుకోవాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గత ఫిబ్రవరి నెలలోనే సూచించిన సంగతి తెలిసింది. ఆర్‌బీఐ ఆంక్షలు తొలుత మార్చి 1 నుంచే అమలులోకి రావాల్సి ఉంది. అయితే, మరి కాస్త సమయం ఇస్తూ గడువును మార్చి 15కు పొడిగించారు. ఇప్పుడు ఈ గడువు సైతం మరో రోజులోనే ముగియనుంది. ఇప్పుడు మరోసారి పొడిగింటే అవకాశాలు లేనట్లే కనిపిస్తోంది. ఇప్పటి వరకు దీనిపై ఎలాంటి అప్డేట్ లేదు. దేశ వ్యాప్తంగా మొత్తం 8 కోట్లకుపైగా పాస్ట్ ట్యాగ్ లు వినియోగంలో ఉన్నాయి.



# మరో కంపెనీ వాటా మొత్తం కొనుగోలు..

భారత అత్యంత సంపన్నుడు ముకేశ్ అంబానీ తన వ్యాపారాల్ని విస్తరించడంలో దూసుకెళు ్తున్నారు. తాజాగా మరో డీల్ చేసుకున్నారు. ఇప్పటికే వాల్ట్ డిస్నీతో తమ మీడియా వ్యాపార కార్యకలాపాల్ని విలీనం చేయనున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రకటించగా.. ఇప్పుడు మరో కీలక ప్రకటన చేసింది.

వయాకామ్18లో మరో సంస్థకు ఉన్న13 శాతం వాటాల్ని కొనుగోలు చేయనున్నట్లు పేర్కొంది. ఇండియా టెలివిజన్ రంగం వ్యాపారంలో తమకు ఉన్న వాటాల్ని రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు విక్రయిస్తున్నట్లు అమెరికాకు చెందిన పారామౌంట్ గ్లోబల్ గురువారం రోజు ప్రకటన చేసింది. ఈ మేరకు ఇప్పటికే రెండు సంస్థల మధ్య నిశ్చయాత్మక ఒప్పందం కుదిరిందని వెల్లడించింది. అయితే నియంత్రణ సంస్థల నుంచి వచ్చే అనుమతులు మాత్రమే మిగిలి ఉన్నట్లు తెలిపింది. ఈ డీల్‌లో భాగంగా కొన్ని షరతులు విధించుకున్నామని.. వాటికి రెండు సంస్థలు కట్టుబడి ఉంటే మాత్రమే డీల్ ప్రాసెస్ పూర్తవుతుందని స్పష్టం చేసింది. వయాకామ్18 మీడియా ప్రైవేట్ లిమిటెడ్‌లో పారామౌంట్ గ్లోబల్ కు ఉన్న 13.1 శాతం వాటాల్ని రూ. 4286 కోట్లతో కొనుగోలు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు మరోవైపు రిలయన్స్ ఇండస్ట్రీస్ కూడా స్టాక్ ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో వెల్లడించింది.

ఇంకోవైపు రిలయన్స్, వయాకామ్18, స్టార్ డిస్నీ మధ్య ఏర్పాటు చేయాలని నిర్ణయించిన జాయింట్ వెంచర్ పూర్తయిన తర్వాత మాత్రమే ఈ తాజా కొనుగోలు ఒప్పందం అమల్లోకి వస్తుందని ఎక్స్ఛేంజీలకు పారామౌంట్ తెలియజేసింది. కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యాక కూడా పారామౌంట్ తన కంటెంట్‌ను వయాకామ్18కు అందిస్తున్నట్లు వెల్లడించింది. ఇక ఈ కొనుగోలు ప్రక్రియ పూర్తయితే.. వయాకామ్ కంపెనీలో రిలయన్స్ వాటా 70.49 శాతానికి చేరుతుంది.

భారత్‌లో తమ మీడియా వ్యాపార కార్యకలాపాల్ని విలీనం చేస్తామని రిలయన్స్ ఇండస్ట్రస్, అమెరికా సంస్థ వాల్ట్ డిస్నీ ఇప్పటికే ప్రకటించాయి. విభిన్న భాషల్లో మొత్తం 120 టీవీ ఛానెల్స్ (స్టార్ ప్లస్, కలర్స్, స్టార్ గోల్డ్ వంటి ఎంటర్‌టైన్మెంట్ ఛానెళ్లు, స్టార్ స్పోర్ట్స్, స్పోర్ట్18 వంటి క్రీడా ఛానెళ్లు), రెండు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ (హాట్‌స్టార్, జియో సినిమా) కలిగి ఉండటం సహా దేశవ్యాప్తంగా చూస్తే 75 కోట్ల మంది వీక్షకుల సంఖ్యతో భారత మీడియా, వినోద రంగంలోనే అతిపెద్ద సంస్థగా ఇది అవతరిస్తుంది. డీల్‌లో భాగంగా.. స్టార్ ఇండియాలో వయాకామ్ 18 మీడియా వ్యాపారం విలీనం అవుతుందని రెండు సంస్థలు తెలిపాయి. విలీనం అనంతరం.. సంస్థ విలువ రూ. 70,352 కోట్లుగా ఉండొచ్చని అంచనా. ఇంకా సోనీ, నెట్‌ఫ్లిక్స్ వంటి సంస్థలతో పోటీపడేందుకు విలీన అనంతర సంస్థలో రూ. 11,500 కోట్లు పెట్టుబడిగా పెట్టేందుకు అంగీకరించింది రిలయన్స్ ఇండస్ట్రీస్.

# శాలరీ, అద్దె, క్యాష్ విత్ డ్రా, డిపాజిట్లు..

ఆదాయపు పన్ను గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అయితే, కొన్ని లావాదేవీలపై ట్యాక్స్ డిడక్టెడ్ ఎట్ సోర్స్ కట్ అవుతుంది. అందులో జీతం, ఇంటి అద్దె, వడ్డీ ఆదాయాలు, నగదు ఉపసంహరణ, ఫిక్స్‌డ్ డిపాజిట్ల వంటివి ఉన్నాయి. మరి ఆయా ట్రాన్సాక్షన్లపై దేనికి ఎంత టీడీఎస్ రేటు ఉంది? అనే లిస్ట్ ఓసారి పరిశీలిద్దాం. జీతం, బ్యాంకు డిపాజిట్లపై వడ్డీ ఆదాయం, కమీషన్, ఇంటి రెంటు, డివిడెండ్లు వంటి ఆదాయాలపై నిర్దేశిత పరిమితి దాటి రాబడి ఉంటే ఆయా ట్రాన్సాక్షన్లపై ట్యాక్స్ డిడక్టెడ్ ఎట్ సోర్స్ (టీడీఎస్) కట్ అవుతుంది. అయితే, టీడీఎస్ అనేది నిబంధనల ప్రకారం.. ఒక్కో ట్రాన్సాక్షన్‌కు ఒక్కో విధంగా ఉంది. ఉదాహరణకు ఒక వ్యక్తి నెలకు రూ.50 వేలు ఆ పైన ఇంటి రెంటు చెల్లిస్తున్నాడు అనుకుందాం. ఇంటి యజమానికి రెంటు చెల్లించే ముందే దానిపై 5 శాతం టీడీఎస్ కట్టాల్సి ఉంటుంది. టీడీఎస్ డిడక్షన్‌కి సంబంధించిన రూల్స్ కచ్చితంగా అనుసరించాల్సి ఉంటుంది. అలాగే టీడీఎస్ రిటర్న్లు ఫైల్ చేయాలి. లేదంటే పెనాల్టీలు పడే అవకాశం ఉంది. కొన్ని సార్లు చట్టపరమైన చర్యలూ ఎదుర్కోవలసి వస్తుంది.

**194ఈఈ సెక్షన్ ప్రకారం.. నేషనల్ సేవింగ్స్ స్కీమ్ లో ఇన్వెస్ట్ చేస్తే రూ.2,500 వరకు మినహాయింపు ఉంటుంది. ఆ తర్వాత 10 శాతం టీడీఎస్ కట్టాలి.సెక్షన్ 194ఎఫ్ ప్రకారం.. మ్యూచువల్ ఫండ్స్ యూనిట్ల కొనుగోలు చేస్తే ఎలాంటి మినహాయింపు లేదు 20 శాతం టీడీఎస్ పడుతుంది. 194హెచ్ ప్రకారం.. కమీషన్, బ్రోకరేజీ రూ.15 వేల వరకు మినహాయింపు ఉంటుంది. ఆ పైన 5 శాతం టీడీఎస్ పడుతుంది.**

టీడీఎస్ రేట్లు అనేవి ఆదాయ స్థాయి, ఎక్కడి నుంచి వస్తుంది?, ఆదాయం పొదుతున్న వ్యక్తి రెసిడెంటా, నాన్ రెసిడెంటా అనే అంశాలపై ఆధారపడి ఉంటుంది. కొన్ని కేసుల్లో టీడీఎస్ డిడక్ట్ చేయకపోతే 7 ఏళ్ల వరకు జైలు శిక్ష సైతం పడే అవకాశం ఉంది. ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 276బీ ప్రకారం జైలు శిక్ష సైతం ఉంటుంది. డబ్బులు చెల్లిస్తున్నప్పుడు సంబంధిత రేటులో టీడీఎస్ చెల్లించాల్సి ఉంటుంది. నిర్దేశిత సమయంలోపూ టీడీఎస్ సర్టిఫికేట్ తీసుకోవాలి. ఇంటి రెంటు విషయానికి వస్తే రూ.50 వేలు, ఆపైన రెంటు చెల్లిస్తే అద్దెకు ఉండే వ్యక్తి ఫామ్ 26క్యూసీ దాఖలు చేసిన తర్వాత యజమానికి 15 రోజుల్లోగా ఫామ్ 16సీ అందించాల్సి ఉంటుంది.

ఏ ట్రాన్సాక్షన్లకు ఎంత టీడీఎస్ రేటు?

సెక్షన్ 192 ప్రకారం నెలవారీ జీతంపై బేసిక్ ఎగ్జెంప్షన్ ఉంటుంది. బేసిక్ శాలరీని బట్టి టీడీఎస్ కట్ చేస్తాయి కంపెనీలు

సెక్షన్ 192ఏ ప్రకారం.. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ప్రీమెచ్యూర్ విత్ డ్రా చేస్తే రూ.50 వేల వరకు మినహాయింపు ఉంటుంది. ఆపైన విత్ డ్రా చేస్తే పాన్ కార్డు ఇచ్చిన వారికి 10 శాతం, పాన్ కార్డు ఇవ్వకుంటే 20 శాతం టీడీఎస్ కట్టాలి. సెక్షన్ 193 ప్రకారం.. సెక్యూరిటీలపై వడ్డీ రూ.5000 వరకు మినహాయింపు ఉంటుంది. ఈ లిమిట్ దాటితే 10 శాతం టీడీఎస్ పడుతుంది. సెక్షన్ 194 ప్రకారం.. డివిడెండ్ ఆదాయంపై రూ.5000 వరకు మినహాయింపు లభిస్తుంది. ఈ పరిమితి దాటితే 10 శాతం టీడీఎస్ ఉంటుంది. సెక్షన్ 194ఏ ప్రకారం.. బ్యాంకులు, పోస్టాఫీసు డిపాజిట్లపై వడ్డీ ఆదాయం సీనియర్ సిటిజన్లకు అయితే రూ.50 వేల వరకు మినహాయింపు లభిస్తుంది. జనరల్ కస్టమర్లకు రూ.40 వేల వరకు ఎలాంటి టీడీఎస్ ఉండదు. లిమిట్ దాటితే 10 శాతం చొప్పున టీడీఎస్ కట్ అవుతుంది. సెక్షన్ 194బీ ప్రకారం.. లాటరీ, పజిల్స్, కార్డు ఆటల ద్వారా ఆదాయం వస్తే రూ.10 వేల వరకు మినహాయింపు ఉంటుంది. లిమిట్ దాటితే 30 శాతం టీడీఎస్ కట్టాలి. సెక్షన్ 194బీఏ ప్రకారం.. ఆన్‌లైన్ గేమ్స్ ద్వారా ఆదాయం వస్తే ఎలాంటి మినహాయింపులు లేవు. 30 శాతం టీడీఎస్ కట్టాల్సిందే. సెక్షన్ 194బీబీ ప్రకారం.. గుర్రపు పందేల ద్వారా ఆదాయం వస్తే రూ.10 వేల వరకు మినహాయింపు ఉంటుంది. లిమిట్ దాటితే 30 శాతం టీడీఎస్ పడుతుంది.



సెక్షన్ 194డీ ప్రకారం.. వ్యక్తులు, కంపెనీలకు ఇన్సూరెన్స్ కమీషన్ వస్తే రూ.15 వేల వరకు మినహాయింపు ఉంటుంది. లిమిట్ దాటితే వ్యక్తులకు అయితే 5 శాతం, కంపెనీలకు అయితే 10 శాతం టీడీఎస్ పడుతుంది. సెక్షన్ 194డీఏ ప్రకారం.. లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీల ప్రీమియం రూ.1 లక్ష వరకు మినహాయింపు ఉంటుంది. దాటితే 5 శాతం టీడీఎస్ కట్టాలి. 194ఈఈ సెక్షన్ ప్రకారం.. నేషనల్ సేవింగ్స్ స్కీమ్ లో ఇన్వెస్ట్ చేస్తే రూ.2,500 వరకు మినహాయింపు ఉంటుంది. ఆ తర్వాత 10 శాతం టీడీఎస్ కట్టాలి. సెక్షన్ 194ఎఫ్ ప్రకారం.. మ్యూచువల్ ఫండ్స్ యూనిట్ల కొనుగోలు చేస్తే ఎలాంటి మినహాయింపు లేదు 20 శాతం టీడీఎస్ పడుతుంది. 194హెచ్ ప్రకారం.. కమీషన్, బ్రోకరేజీ రూ.15 వేల వరకు మినహాయింపు ఉంటుంది. ఆ పైన 5 శాతం టీడీఎస్ పడుతుంది.

194ఐ ప్రకారం.. ఇంటి అద్దె విషయంలో ప్లాంట్, మెషనరీ కోసం రూ.2,40,000 వరకు మినహాయింపు ఉంటుంది ఆపైన 2 శాతం టీడీఎస్ కట్టాలి. అదే ల్యాండ్, బిల్డింగ్, ఫర్నీచర్ దాని కోసం రూ.2.40 లక్షల మినహాయింపు ఉంటుంది. ఆపైన 10 శాతం టీడీఎస్ కట్టాలి. 194 ఐఏ ప్రకారం.. వ్యవసాయ భూమి మినహా స్థిరాస్తి లావాదేవీలకు రూ.50 లక్షల వరకు మినహాయింపు ఉంటుంది. ఆపైన 1 శాతం టీడీఎస్ కట్టాలి. 194ఎన్ ప్రకారం.. క్యాష్ విత్ డ్రా చేసినప్పుడు కోఆపరేటివ్ సొసైటీల్లో రూ.3 కోట్లు, ఇతరులకు రూ.1 కోటి వరకు మినహాయింపు ఉంటుంది. ఆ పైన 2 శాతం టీడీఎస్ పడుతుంది. వివిధ బ్యాంకు ఖాతాల నుంచి నగదు విత్ డ్రా చేస్తే రూ.1 కోటి వరకు మినహాయింపు ఉంటుంది. ఆపైన 2 శాతం టీడీఎస్ పడుతుంది. యాప్ ల ద్వారా విత్ డ్రా చేస్తే రూ.20 లక్షల వరకు మినహాయింపు ఉంటుంది. ఆపైన 2 శాతం టీడీఎస్ కట్టాలి. అదే రూ.1 కోటి దాటితే 5 శాతం టీడీఎస్ పడుతుంది.

# అధిక వడ్డీ ఆశతో డబ్బులేస్తున్నారా?




బ్యాంకులు అధిక వడ్డీ ఆఫర్ చేస్తున్నాయని మీరు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తున్నారా? అయితే, ఎఫ్‌డీల్లోనూ కొన్ని ప్రతికూలతలు ఉన్నాయి. అసలు ఫిక్స్‌డ్ డిపాజిట్ వల్ల ఎలాంటి నష్టాలు ఉంటాయి, ఎందుకు బ్యాంకులో డబ్బులు దాచుకోకూడదు అనేందుకు 5 రకాల కారణాలను ఇప్పుడు మనం తెలుసుకుందాం.

అధిక వడ్డీ ఆశతో బ్యాంకులో డబ్బులేస్తున్నారా? కష్టపడి సంపాదించిన డబ్బులను ఎలాంటి రిస్క్ లేకుండా అధిక వడ్డీ అందించే పెట్టుబడి మార్గంలో పెట్టి రాబడి అందుకోవాలని చాలా మంది భావిస్తుంటారు. అలాంటి వారు ముందుగా ఆలోచించేది బ్యాంకులు అందించే ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలే. ఇటీవలి కాలంలో బ్యాంకులు సైతం గరిష్ఠ వడ్డీ రేట్లు అందిస్తున్నాయి. కొన్ని స్పెషల్ స్కీమ్స్ ద్వారా అదనపు వడ్డీని అందిస్తున్నామని చెబుతున్నాయి. దీంతో ఆయా పథకాల్లో తమ డబ్బులను డిపాజిట్ చేస్తున్న వారి సంఖ్య పెరుగుతోంది. ప్రస్తుతం చాలా బ్యాంకుల్లో 7 శాతానిపైగా వడ్డీ రేట్లు ఉన్నాయి. మంచి రాబడి కోరుకునే వారు ఇప్పుడు డిపాజిట్ చేయడానికి మంచి సమయంగా చెప్పవచ్చు. కొన్ని చిన్న బ్యాంకుల్లో ఏకంగా 9 శాతం మేర వడ్డీ రేట్లు ఉన్నాయి. అయితే, బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసే ముందు వాటిలో ఉండే ప్రతికూలతలు సైతం తెలుసుకోవాలి. చాలా మందికి పోస్ట్ ట్యాక్స్ రిటర్న్లు అనేవి 5 శాతం వడ్డీతో అందుతాయి. అలాగే ఫిక్స్‌డ్ డిపాజిట్ అమౌంట్ పై వచ్చే వడ్డీ పైనా ట్యాక్స్ పడుతుంది. రాబడి తగ్గిపోతుంది పన్నుల కారణంగా మీ చేతికి అందే సంపద మొత్తం చాలా తగ్గిపోతుందని చెప్పవచ్చు. ద్రవ్యోల్బణ ప్రకారం చూసుకుంటే దీర్ఘకాలంలో మీ రాబడిలో భారీగా కోత పడుతుంది.

ఉదాహరణకు పైన పేర్కొన్నట్లు 5 శాతం రిటర్న్లు అనేవి యావరేజ్ కన్జ్యూమర్ ఇన్‌ఫ్లేషన్ రేటుతో పోల్చినట్లయితే చాలా తక్కువ అని చెప్పవచ్చు. ఇది దీర్ఘకాలంలో మీ సంపదను మరింత తగ్గిస్తుంది. ట్యాక్స్ సేవింగ్స్‌కు సరైనది కాదు ఇన్‌కమ్ ట్యాక్స్ యాక్ట్‌లోని సెక్షన్ 80సీ కింద ట్యాక్స్ సేవింగ్స్ కోసం చాలా మంది 5 ఏళ్ల మెచ్యూరిటీ టెన్యూర్ ఫిక్స్‌డ్ డిపాజిట్లలో పెట్టుబడి పెడుతుంటారు. సెక్షన్ 80 సీ ద్వారా ట్యాక్స్ డిడక్షన్ లిమిట్ రూ. 1.5 లక్షల వరకు మాత్రమే ఉంటుంది. ఫిక్స్‌డ్ డిపాజిట్ల ద్వారా వచ్చే రాబడి ట్యాక్స్ పరిధిలోకి వస్తుంది కాబట్టి ట్యాక్స్ సేవింగ్స్ కోసం ఎఫ్‌డీ చేయడం అంత ప్రభావవంతమైన ఎంపిక కాదని చెప్పవచ్చు. ముఖ్యంగా శాలరీ అందుకునే వారు, ఇతర వేతన జీవులు బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు కాకుండా పీపీఎఫ్, వీపీఎఫ్, ఎన్‌పీఎస్ వంటి ఇతర ట్యాక్స్ ఫ్రీ రిటర్న్లు ఇచ్చే పథకాలను ఎంచుకోవడం ఉత్తమం. రూ.5 లక్షల వరకే బీమా కవరేజీ మీరు బ్యాంకులో ఎంత మొత్తంలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసినా మీకు రూ.5 లక్షల వరకే ఇన్సూరెన్స్ భద్రత ఉంటుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్‌బీఐ ఆధ్వర్యంలోని డీఐసీజీసీ ఇన్సూరెన్స్ అనేది రూ.5 లక్షల వరకు బీమా రక్షణ కల్పిస్తుంది. అయితే, పోస్టాఫీసు స్కీమ్ పీపీఎఫ్, ఎన్ఎస్‌సీ, కేవీపీ వంటివి గ్యారంటీ రిటర్న్లు ఇస్తాయి. వాటికి కేంద్ర ప్రభుత్వ హామీ ఉంటుంది. అలాగే ట్యాక్స్ బెనిఫిట్స్ కూడా ఉంటాయి. దీర్ఘకాలం పాటు ఇన్వెస్ట్ చేసి మంచి రాబడి కోరుకునే వారికి ఎఫ్‌డీ సరైన మార్గం కాదనే చెప్పాలి. బ్యాంక్ ఎఫ్‌డీతో పోలిస్తే పీపీఎఫ్, వీపీఎఫ్, ఎన్‌పీఎస్ అనేవి ట్యాక్స్ ఫ్రీ రిటర్న్లు అందిస్తాయి. అలాగే పలు మ్యూచువల్ ఫండ్స్ సైతం దీర్ఘకాలంలో ఎక్కువ రాబడిని ఇస్తాయి. అయితే, మూచ్యువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేసే వారు నిపుణుల సలహాలు తీసుకుని ఇన్వెస్ట్ చేయాలి.

# ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి అప్‌డేట్ చేయాల్సిందేనా?

మీరు ఆధార్ కార్డు తీసుకొని 10 సంవత్సరాలకుపైగా అయిందా? అప్పటి నుంచి దాంట్లో ఏం అప్‌డేట్ చేయలేదా? మరి 10 సంవత్సరాల వరకు అప్‌డేట్ చేయకుంటే ఇప్పుడు చేయాలని పలు కథనాలు వస్తున్న సంగతి తెలిసిందే. మరి ఇలాంటి వారు కచ్చితంగా ఆధార్ కార్డును అప్‌డేట్ చేయాల్సిందేనా? దీనిపై యూఐడీఏఐ ఏం చెబుతోంది చూద్దాం. ఆధార్ కార్డు.. భారత పౌరులందరికీ ఇది తప్పనిసరి. ఇది ఎంతో ముఖ్యమైన డాక్యుమెంటు అన్న సంగతి తెలిసిందే. ఆధార్ కార్డులో అన్ని వివరాలు సరిగా ఉండాలి. పేరు, పుట్టిన తేదీ, తండ్రి పేరు, అడ్రస్ ఇలా అన్నీ సరిగా ఉన్నప్పుడే ప్రయోజనాలు దక్కుతాయి. ఇప్పుడు దాదాపు అన్ని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు కూడా ఆధార్‌తో ముడిపడి ఉంటున్నాయి. ఆ ఆధార్‌లో అడ్రస్ సరిగా లేనప్పుడు పాన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్, బ్యాంక్ స్టేట్‌మెంట్స్ వంటివి కూడా పొందలేరు. అయితే మరి ఆధార్ కార్డులో ఏదైనా డాక్యుమెంట్ అప్‌డేట్ చేసుకునేందుకు డిసెంబర్ 14 వరకు ఉచితం అన్న సంగతి తెలిసిందే. ఏమైనా మార్పులుంటే ఈ లోపే చేసుకోవడం ఉత్తమం అని చెబుతున్నారు. భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ కూడా ఆధార్ కార్డు అప్‌డేట్ చేసుకోవాలని భారత పౌరులకు సూచిస్తోంది. ఇంకా పదేళ్ల కిందట ఆధార్ కార్డు పొందిన వారు, అప్పటి నుంచి ఒక్కసారి కూడా అప్‌డేట్ చేయకుంటే చేసుకోవాలని సూచన చేస్తోంది. అయితే ఇది తప్పనిసరి మాత్రం ఏం కాదని స్పష్టం చేసింది. కానీ.. అప్‌డేట్ చేసుకుంటే మంచిదని ప్రోత్సహిస్తూ వస్తోంది.




ఆధార్ కార్డు తీసుకొని చాలా ఏళ్లయిందను కుందాం. మీరు ఈ మధ్యలో ఊరు మారినా, ప్రాంతం మారినా, సిటీకి వెళ్లినా.. అడ్రస్ మారుతుంది. అప్పుడు ఆధార్ కార్డులో కూడా అడ్రస్ మార్చుకోవడం ఉత్తమం. అడ్రస్ సరిగా లేకుంటే పాన్ కార్డు, ఆధార్, పాస్‌పోర్ట్ సహా బ్యాంక్ స్టేట్‌మెంట్లు వంటివి కూడా పొందలేరు.

ఆన్‌లైన్‌లో ఆధార్ కార్డుకు సంబంధించి ఇంకా ఆధార్ కార్డుకు సంబంధించి ఏదైనా అనుమానం/సందేహాలు ఉంటే 1947 నంబర్‌కు కాల్ చేయొచ్చు. ఇది టోల్ ఫ్రీ నంబర్. దాదాపు అన్ని భాషల్లో కస్టమర్ సర్వీస్ ప్రతినిధులు అందుబాటులో ఉంటారు. ఆధార్ కార్డులో అడ్రస్ అప్‌డేట్ చేసుకునేందుకు గుర్తింపు, అడ్రస్ కోసం.. రేషన్ కార్డు, ఓటర్ ఐడీ కార్డు లేదా ఏదైనా ఐడెంటిటీ కార్డు ఉంటే సరిపోతుంది. కేవలం ఐడెంటిటీ కోసమైతే పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, 10 మెమో ఉండాలి. కేవలం అడ్రస్ అప్‌డేట్ కోసం ఎలక్ట్రిసిటీ/వాటర్/గ్యాస్ బిల్ (గత 3 నెలలవి), బ్యాంక్/పోస్టాఫీస్ పాస్‌బుక్, రెంట్/లీజ్/లైసెన్స్ అగ్రిమెంట్ ఏదైనా సరిపోతుంది. అయితే ఆన్‌లైన్ నుంచి అడ్రస్, డాక్యుమెంట్లు మాత్రమే అప్డేట్ చేసుకోవచ్చు. ఇతర సేవల కోసం ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ కేంద్రాలకు వెళ్లాల్సి ఉంటుంది. మొబైల్ నంబర్ అప్‌డేషన్ కోసం ఏ డాక్యుమెంట్లు కూడా అవసరం లేదు.

# బంపర్ బొనాంజా.. డిపాజిట్ వడ్డీ రేట్లు భారీగా పెంచిన దిగ్గజ బ్యాంక్..

ప్రైవేట్ రంగానికి చెందిన దిగ్గజ బ్యాంకు అదిరిపోయే శుభవార్త ప్రకటించింది. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను భారీగా పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం ఇవాళ్టి నుంచే (డిసెంబర్ 11) అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచుతున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో.. ఈ బ్యాంకు శు భవార్త చెప్పడం విశేషం.

దిగ్గజ బ్యాంకు.. కోటక్ మహీంద్రా బ్యాంకు కీలక ప్రకటన చేసింది. ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను పెంచేసింది. ఎంపిక చేసిన టెన్యూర్లపై ఇది వర్తిస్తుంది. రూ. 2 కోట్లకు లోబడిన బ్యాంక్ డిపాజిట్లపై వడ్డీ రేట్ల పెంపు ఉంటుందని బ్యాంక్ తన అధికారిక వెబ్‌సైట్‌లో వెల్లడించింది. 2023, డిసెంబర్ 11 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. కోటక్ మహీంద్రా బ్యాంకు ఇప్పుడు జనరల్ సిటిజెన్లకు 2.75 శాతం నుంచి 7.25 శాతం వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తోంది. 15-30 రోజుల టెన్యూర్‌పై జనరల్ సిటిజెన్స్‌కు 3 శాతం, సీనియర్ సిటిజెన్లకు 3.50 శాతం వడ్డీ లభిస్తుంది. 31-45 రోజుల డిపాజిట్లపై వరుసగా 3.25 శాతం, 3.75 శాతం వడ్డీ వస్తుంది. అన్ని టెన్యూర్లపైనా సీనియర్ సిటిజెన్లకు సాధారణ ప్రజల కంటే 50 బేసిస్ పాయింట్ల మేర అదనంగా వడ్డీ వస్తుంది. 181-269 రోజుల టెన్యూర్ పై సాధారణ ప్రజలకు 6 శాతం, సీనియర్ సిటిజెన్లకు 6.50 శాతం మేర వడ్డీ లభిస్తుంది. 365 రోజుల నుంచి 389 రోజుల డిపాజిట్‌పై సాధారణ ప్రజలకు 7.10 శాతం,




సీనియర్ సిటిజెన్లకు 7.60 శాతం వడ్డీ అందుతుంది. ఇక 23 నెలల డిపాజిట్‌పై సాధారణ ప్రజలకు 7.25 శాతం, సీనియర్ సిటిజెన్లకు అత్యధికంగా 7.80 శాతం వడ్డీ వస్తుంది.మరోవైపు సీనియర్ సిటిజెన్లకు 3.25 శాతం నుంచి 7.75 శాతం వడ్డీ వస్తోంది. బ్యాంక్ తాజాగా 3 సంవత్సరాల నుంచి 4 సంవత్సరాల వ్యవధి డిపాజిట్లపై 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేట్లను పెంచేసింది. దీంతో ఇది గతంలో 6.50 శాతంగా ఉండగా.. ఇప్పుడు 7 శాతానికి చేరింది. ఇక నాలుగేళ్ల టెన్యూర్ నుంచి ఐదేళ్ల లోపు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 75 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేట్లను పెంచింది. దీంతో ఇది గతంలో 6.25 శాతంగా ఉండగా.. ఇప్పుడు 7 శాతానికి పెరిగింది. ఇప్పుడు ఏయే టెన్యూర్లపై వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయనేది చూద్దాం. 7-14 రోజుల వ్యవధి డిపాజిట్లపై సాధారణ ప్రజలకు 2.75 శాతం, సీనియర్ సిటిజెన్లకు 3.25 శాతం వడ్డీ వస్తుంది. 15-30 రోజుల టెన్యూర్‌పై జనరల్ సిటిజెన్స్‌కు 3 శాతం, సీనియర్ సిటిజెన్లకు 3.50 శాతం వడ్డీ లభిస్తుంది. 31-45 రోజుల డిపాజిట్లపై వరుసగా 3.25 శాతం, 3.75 శాతం వడ్డీ వస్తుంది. అన్ని టెన్యూర్లపైనా సీనియర్ సిటిజెన్లకు సాధారణ ప్రజల కంటే 50 బేసిస్ పాయింట్ల మేర అదనంగా వడ్డీ వస్తుంది. 181-269 రోజుల టెన్యూర్ పై సాధారణ ప్రజలకు 6 శాతం, సీనియర్ సిటిజెన్లకు 6.50 శాతం మేర వడ్డీ లభిస్తుంది. 365 రోజుల నుంచి 389 రోజుల డిపాజిట్‌పై సాధారణ ప్రజలకు 7.10 శాతం, సీనియర్ సిటిజెన్లకు 7.60 శాతం వడ్డీ అందుతుంది. ఇక 23 నెలల డిపాజిట్‌పై సాధారణ ప్రజలకు 7.25 శాతం, సీనియర్ సిటిజెన్లకు అత్యధికంగా 7.80 శాతం వడ్డీ వస్తుంది.

రికరింగ్ డిపాజిట్ వడ్డీ రేట్లు..

కోటక్ మహీంద్రా బ్యాంక్ రికరింగ్ డిపాజిట్లపై 6 శాతం నుంచి 7.20 శాతం వరకు వడ్డీ ఆఫర్ చేస్తోంది. సీనియర్ సిటిజెన్లకు అయితే 6.50 శాతం నుంచి 7.70 శాతం వరకు ఇస్తోంది. ఇక ఇది 6 నెలల నుంచి 10 ఏళ్ల టెన్యూర్‌పై వర్తిస్తుంది. 15, 18, 21 వరుసగా సాధారణ ప్రజలకు అత్యధికంగా 7.20 శాతం, సీనియర్ సిటిజెన్లకు 7.70 శాతం వడ్డీ వస్తుంది.

# అందరి చూపు..



మెగాస్టార్ చిరంజీవి పొంగల్ బరిలో బంపర్ హిట్ పట్టేశారు. ఇప్పుడు ఫ్యాన్స్ చూపు చిరంజీవి నెక్ట్స్ మూవీపై సాగుతోంది. అదెప్పుడు వస్తుందా అన్నదే అభిమానుల ఆసక్తి. దానిపైనే చర్చోపచర్చలు సాగుతున్నాయి. చిరంజీవి కెరీర్ లోనే కాదు, టాలీవుడ్ సీనియర్ హీరోస్ అందరిలోనూ భారీ వసూళ్ళు చూసిన చిత్రంగా మన శంకరవరప్రసాద్ గారు నిలచింది. దాంతో అభిమానులు మేఘాల్లో తేలిపోతున్నారు. చిరంజీవి రాబోయే సినిమా విశ్వంభర సైతం సక్సెస్ రూటులో సాగడం ఖాయమని వారు ఆశిస్తున్నారు. చిరంజీవి కొన్ని ఫ్లాపుల తరువాత బిగ్ హిట్స్ వరుసగా సాగిస్తూ పోయారు. అందుకు ఆయన కెరీర్‌లో ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి.

ఆ తరువాత 'మన శంకరవరప్రసాద్ గారు' ఖచ్చితంగా విజయం సాధిస్తుంది. అప్పుడు 'విశ్వంభర' బిజినెస్ కూడా బాగా జరుగుతుంది కాబట్టి సక్సెస్ గ్యారంటీ అని మేకర్స్ భావించినట్టు సమాచారం. అనుకున్నట్టుగానే 'మన శంకర వరప్రసాద్ గారు' బంపర్ హిట్టయింది. అందువల్ల 'విశ్వంభర'కు కూడా క్రేజ్ ఉంటుంది. కాబట్టి ఎలాంటి ప్రాబ్లెమ్ లేదని సరైన సమయం చూసుకొని బాక్సాఫీస్ బరిలో దూకుతుందని పరిశీలకులు అంటున్నారు. ఇక్కడే కొందరిలో అనుమానాలు వస్తున్నాయి. ఇలా గ్రాఫిక్స్ కోసం డిలే అయిన 'అంజి' సినిమా 2004 సంక్రాంతి సీజన్‌లో వచ్చినా, ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేక పోయింది కదా అని గుర్తు చేస్తున్నారు. 'అంజి'లాగా 'విశ్వంభర' కూడా అవుతుందా అన్న అనుమానాలు ఉండవచ్చు. అయితే ఇక్కడే ఓ ఆసక్తికరమైన అంశం కూడా చోటు చేసుకుంది. అదేమిటంటే 'విశ్వంభర' చిత్రానికి వశిష్ఠ దర్శకుడు. అతను యంగ్ డైరెక్టర్ కావడం వల్ల నవతరం ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా సినిమాను రూపొందించి ఉంటారని నమ్ముతున్నారు ఫ్యాన్స్. అంతేకాదు, గ్రాఫిక్స్ వర్క్ లోనూ వశిష్ఠ ఆరితేరినవాడని ఆయన తొలి సినిమా 'బింబిసార' చూసిన వారికి అర్థమవుతుంది. అందులోనూ చిరంజీవి లాంటి మెగాస్టార్‌తో తీసిన సినిమా కాబట్టి 'విశ్వంభర' పాత తరం అభిమానులను సైతం ఆకట్టుకుంటుందని భావిస్తున్నారు. ఇలా చిరంజీవి తరువాతి చిత్రం 'విశ్వంభర'పై చర్చ సాగుతోంది. ఈ డిస్కషన్ సినిమాకు మరింత క్రేజ్ సంపాదించి పెడుతుందనీ భావిస్తున్నారు. ప్రస్తుతం 'విశ్వంభర' చిత్రం జూలై 10 తేదీన విడుదల కానుందని విశేషంగా వినిపిస్తోంది. అదే సరైన సమయమనీ ట్రేడ్ సర్కిల్స్ భావిస్తున్నాయి. అంతేకాదు 2015 జూలై 10న రిలీజైన 'బాహుబలి-ద బిగినింగ్' ఇండస్ట్రీ హిట్‌గా నిలచింది. అదే సీన్ 'విశ్వంభర' విషయంలోనూ రిపీట్ కానుందనీ అభిమానుల అభిలాష.

# మహిళలు ఉంటే...



ఆజ్ కీ రాత్' అంటూ ఒయ్యారాలు పోయినా... 'రా నువు కావాలయ్యా' అంటూ ఒంపుసొంపులతో ఆకట్టుకున్నా... 'స్వింగ్ జరా' అంటూ శరీరాన్ని స్ప్రింగులా తిప్పినా... తమన్నాకే చెల్లింది.. అందుకే ఈమధ్య ఐటెమ్‌సాంగ్స్ స్పెషలిస్టుగా ముద్ర వేసుకుంది. మరోవైపు ప్రేమ, బ్రేకప్, వివాదాలతో ఇటీవల తరచూ వార్తల్లో నిలిచిన ఈ బ్యూటీ పంచుకున్న ఆసక్తికర విశేషాలివి...

నా దృష్టిలో ప్రత్యేక గీతం అంటే డ్యాన్స్ చేయడం మాత్రమే కాదు. అందులో కూడా భావం ఉంటుంది. దాన్ని అర్థం చేసుకుని ప్రేక్షకులపై ప్రభావం చూపించగలగాలి. కొద్ది సేపు తెరమీద కనిపించినా ప్రేక్షకులను మాయ చేయగలగాలి. అది కూడా ఒక కళే. నిజానికి ప్రేక్షకులు సినిమాను మర్చిపోవచ్చేమో గానీ.. పాటలను కచ్చితంగా గుర్తుంచుకుంటారు. 'స్త్రీ 2'లో 'ఆజ్ కి రాత్..' పాట విడుదలైన తర్వాత చాలామంది నాకు ఫోన్ చేసి మెచ్చుకున్నారు. పదే పదే ఆ పాట వింటున్నట్టుగా చెప్పారు. గత ఏడాది అదే టాప్ సాంగ్. అంటే ఒక పాట ఎంతలా ప్రభావితం చేస్తుందో కదా.

ఇప్పటిదాకా అన్ని భాషల్లో కలిపి సుమారు తొంభై సినిమాలు చేశాను. ఈ సుదీర్ఘ ప్రయాణంలో ప్రతీ సినిమా నుంచి ఏదో ఒకటి నేర్చుకున్నా. ప్రతీ సినిమా తర్వాత ఏ సన్నివేశం ఎలా చేశాను? ఇంకా ఎలా మెరుగుపరుచుకోవాలి? అని ఆలోచిస్తా. ఇప్పటికీ నేర్చుకోవడం ఆపలేదు. ప్రతీ సినిమా ఒక కొత్త ప్రారంభంలా ఉంటుంది. ఇంత దూరం వచ్చానంటే అది ప్రేక్షకుల ప్రేమ వల్లే. ఆ ప్రేమకు నేనెప్పుడూ కృతజ్ఞురాలినే.

నేను పరిశ్రమలోకి వచ్చినప్పుడు సెట్‌లో ఎక్కువగా పురుషులే ఉండేవారు. కెమెరా, లైటింగ్, సాంకేతిక విభాగం... ఇలా అన్నింటా వాళ్లే. ఎక్కడోగానీ మహిళలు కనిపించేవారు కాదు. కానీ ఇప్పుడు పరిస్థితుల్లో మార్పు వచ్చింది. మహిళలు అనేక విభాగాల్లో కనిపిస్తున్నారు. దర్శకత్వ బృందం, ఆర్ట్, కాస్ట్యూమ్ డిపార్ట్‌మెంట్, నిర్మాణ బాధ్యతలు... ఇలా చాలా విభాగాల్లో కీలక పాత్రలు పోషిస్తున్నారు. సెట్‌లో మహిళలు ఎక్కువగా ఉంటే... కొత్తగా వచ్చే అమ్మాయిలు మరింత భద్రతగా, సౌకర్యంగా ఫీలవుతారు.

షూటింగ్ ఉందంటే దానికోసం ముందుగా కొంత సన్నద్ధమవుతా. కేవలం మేకప్, కాస్ట్యూమ్ గురించే కాదు... ఒక పాత్ర చేయాలి అంటే ఆ క్యారెక్టర్ మూడ్‌లోకి వెళ్లాలి. అందుకే స్క్రిప్ట్ మళ్లీమళ్లీ చదువుతా. సీన్‌లో ఎమోషన్‌ను అర్థం చేసుకుంటా. చాలాసేపు సెట్‌లో ఉండాలి కాబట్టి... లైట్ స్ట్రెచింగ్స్, బాడీ మూవ్‌మెంట్స్ చేసి శరీరం యాక్టివ్‌గా ఉండేలా

# 'వెడ్డింగ్ ఆఫ్ విరోష్'..




టాలీవుడ్ మోస్ట్ హ్యాపనింగ్ పెయిర్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న మరో నాలుగు రోజుల్లో పెళ్లి పీటలు ఎక్కుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే జైపూర్ ప్యాలెస్‌లో వివాహానికి సంబంధించిన ఏర్పాట్లు చకచకా జరుగుతుండగా సమీప బంధు వులు, వీవీఐపీలు మాత్రమే ఈ వేడుకకు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో గడిచిన వారం పది రోజులుగా వీరి పెళ్లికి సంబం ధించిన వార్తలు వస్తున్నప్ప టికీ ఈ జంట మాత్రం ఎక్కడా అధికారికంగా దానిని ధృవీకరించ లేదు. అలా వచ్చిన వార్తలను ఖండించనూ లేదు. దీంతో అంతా పెళ్లి హడావుడి లోనే ఉండి పోయారు. ఈ క్రమంలో తాజాగా ఆదివారం రష్మిక, విజయ్ స్వయంగా తమ పెళ్లి గురించి ఫస్ట్‌టైం అధికారికంగా ప్రక టిస్తూ ఇద్దరు ఒకే ప్రకటనను తమ సోషల్ మీడి యా అకౌంట్ల ద్వారా బయ టకు వెల్లడించారు. ఆ లెటర్‌లో.. మమ్ములను అమి తంగా ప్రేమించే అభిమాను లకు.. మాకు సంబంధించి ఏ నిర్ణయ మైనా, ప్రణాళిక జరుగక ముందే మీరు ఎప్పుడూ మా వెన్నంటే ఉంటున్నారు. అంతే ప్రేమతో మాకు 'విరోష్' అనే పేరు సైతం పెట్టారు. "మేం ఏదైనా ప్లాన్ చేసుకునే ముందు, ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు.. మీరు ఆల్రెడీ ఆ పనులు చేసిపెడతారు. ఎంతో ప్రేమతో మీరు మాకొక పేరు పెట్టారు. మమ్మల్ని 'విరోష్' అని పిలుస్తున్నారు. అందువల్ల ఈరోజు మీ గౌరవార్థం అదే పేరుతో కలిసి వస్తున్నాం. మా వేడుకను ది వెడ్డింగ్ ఆఫ్ విరోష్ అని పిలవాలని నిర్ణయించుకున్నాం. మమ్మల్ని ఇంత ప్రేమిస్తు న్నందుకు, ఆదరిస్తున్నందుకు మీకు థ్యాంక్స్. మాలో ఎప్పటికీ మీరూ ఓ భాగమే అని లెటర్‌లో వ్రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ లెటర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.

ఫిబ్రవరి 26న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ ప్యాలెస్ లో చాలా సింపుల్‌గా విజయ్ దేవరకొండ - రష్మిక పెళ్లి జరగనున్నట్లు సమాచారం. ఇరు కుటుంబ సభ్యులు, అతి కొద్దిమంది అత్యంత సన్నిహితుల సమక్షంలో వీరి వివాహ వేడుక జరగనుంది. మార్చి 4వ తేదీన హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ తాజ్ కృష్ణలో రాత్రి 7 గంటలకు గ్రాండ్ గా రిసెప్షన్ నిర్వహించనున్నారు.

# ఒక్క గాసిప్..



సోషల్ మీడియాలో ఈ వారం మృణాల్ ఠాకూర్ పెళ్లి వార్తలు సెన్సేషన్ అయ్యాయి. దీని గురించి ఆమె వద్ద ప్రస్తావించగానే పెద్దగా నవ్వి 'నాకైతే ఫిబ్రవరి 14 వాలెంటైన్స్ డేలా కాకుండా 'ఏప్రిల్ ఫూల్స్ డే'లా అనిపించింది. నేను ఎవరినో పెళ్లి చేసుకుంటున్నానని రాసేస్తున్నారు. నిజం చెప్పాలంటే ఈ పుకార్ల వల్ల నాకు కోట్ల రూపాయల ఉచిత పబ్లిసిటీ లభించింది. కానీ సీరియస్‌గా చెప్పాలంటే.. నా పెళ్లి ఎప్పుడు జరిగినా అది నేనే స్వయంగా ప్రకటిస్తాను. మా నాన్న కూడా నన్ను సెటిల్ అవమని అడుగుతుంటారు. అయితే, నాకంటూ ఒక పర్ఫెక్ట్ పార్ట్‌నర్ దొరకాలి కదా! అప్పటి వరకు నా ప్రేమంతా సినిమాలతోనే' అని చెప్పుకొచ్చింది.

మరాఠీ అమ్మాయిని అయినప్పటికీ తెలుగు ప్రేక్షకులు చూపిస్తున్న ఆదరణ చూస్తుంటే ఆశ్చర్యమేస్తుందని అంటుంది మృణాల్. 'సీతారామం'లోని సీతామహాలక్ష్మి పాత్ర నాకు ప్రాణం పోసింది. 'హాయ్ నాన్న'లో యశ్నగా నన్ను రిసీవ్ చేసుకున్న విధానం మర్చిపోలేను. తెలుగు సినిమా పరిశ్రమ కథలకు ఇచ్చే ప్రాధాన్యం అద్భుతం. ఇక్కడ భాష సమస్య అనిపించదు. ఎందుకంటే ఎమోషన్స్ అనేవి యూనివర్సల్. తెలుగులో నటించడం నాలో నటిని మరింత మెరుగుపరిచింది. టాలీవుడ్ నాకు రెండో ఇల్లు వంటిది' అంటూ తెలుగు చిత్ర పరిశ్రమపై అభిమా నాన్ని చాటుకుంది.

టెలివిజన్ నుంచి వెండితెరకు రావడం అంత సులభం కాదని మృణాల్ గుర్తు చేసు కుంది. 'ప్రారంభంలో చాలా మంది నన్ను 'టీవీ నటి' అని ముద్ర వేశారు. నాకు గ్లామర్ పాత్రలు సెట్ కావన్నారు. కానీ వెనకడుగు వేయలేదు. 'లవ్ సోనియా' నుంచి 'హాయ్ నాన్న' వరకు నేను ఎంచుకున్న ప్రతి పాత్ర ఒక చాలెంజ్. ఈ రోజు నేను ఎక్కడున్నా అది కేవలం నా కష్టం వల్ల మాత్రమే కాదు, నన్ను నమ్మిన దర్శకుల వల్ల' అని గుర్తు చేసుకుంది.

# నెగెటివ్ కామెంట్లు



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత తన సెకండ్ ఇన్నింగ్స్‌ను వేగంగా ప్లాన్ చేస్తోంది. ప్రస్తుతం ఆమె నటిస్తున్న యాక్షన్ డ్రామా 'మా ఇంటి బంగారం' షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా, ఈ చిత్రాన్ని మే 15న సమ్మర్ కానుకగా విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నద్ధమవుతోంది. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉండే సామ్, తాజాగా తన అభి మానులతో ఇన్స్టాగ్రామ్ వేదికగా ముచ్చ టించారు. ఈ సందర్భంగా నెటిజన్లు అడిగిన పలు ఆసక్తికర ప్రశ్నలకు ఆమె తనదైన శైలిలో సమాధానాలిస్తూ, ముఖ్యంగా తనపై వచ్చే విమర్శలపై ఘాటుగా స్పందించారు.

సోషల్ మీడియాలో తన వ్యక్తిగత జీవితం, ఆరోగ్యంపై వచ్చే నెగెటివ్ కామెంట్లు, ట్రోల్స్‌ను ఎలా ఎదుర్కొంటారని అడిగిన ప్రశ్నకు సమంత స్పందిస్తూ, ప్రశంసలు తనను పొంగిపోయేలా చేయవని, అలాగే విమర్శలు తనను కుంగదీయలేవని స్పష్టం చేశారు. అయితే తన డిజిటల్ స్పేస్‌లోకి ఎవరైనా కావాలని నెగెటివిటీని తీసుకొస్తే మాత్రం సహించేది లేదని హెచ్చ రించారు. తన ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచుకుంటానో, తన సోషల్ మీడియా పేజీని కూడా అలాగే ఉంచుకోవాలని భావిస్తానని ఆమె పేర్కొన్నారు. ఎవరినైనా బ్లాక్ చేశానంటే వారు తనను బాధపెట్టినట్లు కాదని, తన ప్రపంచంలోకి వారికి ప్రవేశం లేదని అర్థమని అన్నారు.

ఇదే క్రమంలో సోషల్ మీడియా రీల్స్ వల్ల సమయం వృథా అవ్వడంపై కూడా ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నప్పుడు చదువుకోవడానికి ఒక టైమ్ టేబుల్ ఉండేదని, కానీ ఇప్పుడు రీల్స్ వల్ల ఏకాగ్రతను కోల్పోతున్నామేమో అనే భయం వేస్తోందని ఆమె అంగీకరించారు. ఈ పరిస్థితి నుంచి బయట పడటానికి తాను పుస్తకాలు చదవడం, పాడ్ కాస్ట్‌లు వినడం వంటి నియమాలను పాటిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఒత్తిడి ఎదురైనప్పుడు ధ్యానం చేయడం ద్వారా ప్రశాంతత పొందుతానని, ఏదైనా ఫన్నీ విషయం ఎదురైతే కిందపడి మరీ నవ్వుతానని తన వ్యక్తిగత విషయాలను పంచుకున్నారు.

# శ్రీకారం

'హనుమాన్' చిత్రంతో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన దర్శకుడు ప్రశాంత్ వర్మ, తన సినిమాటిక్ యూనివర్స్‌లోని తదుపరి చిత్రం 'జై హనుమాన్'ను అధికారికంగా ప్రారంభించారు. కర్ణాటకలోని హంపి సమీపంలో, ఆంజనేయుడి జన్మస్థలంగా ప్రసిద్ధి చెందిన అంజనాద్రి బెట్టపై పూజా కార్యక్రమాలతో ఈ సినిమా లాంఛనంగా మొదలైంది. ఈ చిత్రంలో హనుమంతుడి కీలక పాత్రను 'కాంతార' ఫేమ్, జాతీయ అవార్డు గ్రహీత రిషభ్ శెట్టి పోషిస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రిషభ్ శెట్టి తన భార్య ప్రగతి శెట్టితో కలిసి హాజరయ్యారు. 'హనుమాన్' హీరో తేజా సజ్జా, దర్శకుడు ప్రశాంత్ వర్మ, నిర్మాతలు పాల్గొన్నారు. ముహూర్తపు షాట్‌కు ప్రముఖ నిర్మాత భూషణ్ కుమార్ క్లాప్ కొట్టగా, అనిల్ థడానీ కెమెరా స్విచాన్ చేశారు. స్క్రిప్ట్ అందుకున్న సమయంలో రిషభ్ శెట్టి భక్తిభావంతో కనిపించిన తీరు అందరినీ ఆకట్టుకుంది.

మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యర్నేని, వై. రవి శంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని టీ-సిరీస్ సమర్పిస్తోంది. 2024 సంక్రాంతి బ్లాక్‌బస్టర్ 'హనుమాన్'కు సీక్వెల్‌గా వస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. అత్యాధునిక సాంకేతికత, గ్రాఫిక్స్‌తో భారతీయ సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పేలా ఈ చిత్రాన్ని రూపొందించనున్నట్లు దర్శకుడు ప్రశాంత్ వర్మ తెలిపారు. గౌర హరి సంగీతం అందిస్తున్న ఈ సినిమాను తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేయనున్నారు. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.

నిర్మాతలు నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ కలసి ప్రశాంత్‌వర్మకు స్క్రిప్ట్‌ను అందించారు. జాతీయ అవార్డు గ్రహీత, 'కాంతార' ఫేమ్ రిషబ్‌శెట్టి ఈ చిత్రంలో ఆంజనేయ స్వామి పాత్రలో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, టీ- సిరీస్ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. దర్శకుడు ప్రశాంత్‌వర్మ ఈ సినిమాను అత్యున్నత సాంకేతిక విలువలతో తెరకెక్కిస్తున్నారు.



# వరుస ఛాన్సులు..



సౌత్ ఇండస్ట్రీలోని యంగ్ హీరోయిన్లలో అచ్చ తెలుగమ్మాయి శ్రీలీల వరుస అవకాశాలతో దూసుకుపోతోంది. ఎనర్జీ, డ్యాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో తక్కువ సమయంలోనే ఆమె మంచి గుర్తింపు తెచ్చుకుంది. 'ధమాకా'తో తెలుగులో తొలి సినిమాతోనే హిట్టు కొట్టిన ఈ బ్యూటీ హిట్లు, ఫ్లాపులతో సంబంధం లేకుండా వరుస ఛాన్సులు దక్కించుకుంటూ బిజీగా మారింది. తన టాలెంట్‌తో నిర్మాతల దృష్టిని ఆకర్షించి అవకాశాలు అందిపుచ్చుకుంటోంది. ప్రస్తుతం టాలీవుడ్‌తో పాటు ఇతర భాషల్లోనూ ఆమె క్రేజ్ పెరుగుతోంది. తెలుగులో ఇప్పటికే పలువురు స్టార్ హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకున్న శ్రీలీల కమర్షియల్ సినిమాల్లో తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ను నిర్మించుకుంది. మాస్ ఎంటర్‌టైనర్ల నుంచి లవ్ స్టోరీల వరకు విభిన్న కథల్లో నటిస్తూ కెరీర్‌ను విస్తరించుకుంటోంది. ఇదే సమయంలో కోలీవుడ్‌పైనా ఆమె దృష్టి సారించింది. శివకార్తికేయన్ హీరోగా తెరకెక్కిన 'పరాశక్తి' ద్వారా తమిళ ప్రేక్షకులకు పరిచయమైన శ్రీలీల అక్కడ కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది. ధనుష్ హీరోగా రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో రూపొందుతున్న భారీ ప్రాజెక్ట్ 'డి55' (వర్కింగ్ టైటిల్)లో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. వండర్‌బార్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ చిత్ర పూజా కార్యక్రమాలు ఇటీవలే పూర్తయ్యాయి. ఇందులో సాయి పల్లవి కూడా కీలక పాత్రలో కనిపించనుండటం ఆసక్తిని పెంచుతోంది. ఈ సినిమా ద్వారా శ్రీలీల కోలీవుడ్‌లో తన స్థానం మరింత బలపరచుకునే అవకాశముందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

ఇదిలా ఉండగా, ఇప్పుడు మరో క్రేజీ ప్రాజెక్ట్ విషయంలో శ్రీలీల పేరు గట్టిగా వినిపిస్తోంది. తమిళ స్టార్ అజిత్ కుమార్ హీరోగా తెరకెక్కనున్న కొత్త చిత్రంలో ఆమె హీరోయిన్‌గా ఎంపికయ్యే అవకాశముందని టాక్ నడుస్తోంది. 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తర్వాత అజిత్ కొంతకాలం రేసింగ్‌పై దృష్టి పెట్టిన సంగతి తెలిసిందే.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.